# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 7 | జూన్, 2022 | పుటలు 26


## ఈ సంచికలో...



| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 4-6 | కీర్తి కిరీటాలు |
| 7 | సంపాదకీయం |
| 7 | ముఖాముఖీ |
| 8-9 | బహిరంగ వేదిక |
| 10-11 | ఆలంబన క్షేత్రం |
| 12 | తెలంగాణ |
| 13-16 | ఆంధ్ర ప్రదేశ్ |
| 17 | ప. బ., ఛత్తీస్ గఢ్, ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 18 | కలం స్నేహితులు |
| 19 | వ్యవస్థాపక సీమ |
| 20 | వివాహ వేదిక |
| 21 | ఆరోగ్యమస్తు |
| 22 | ప్రతిభాస్థలి |
| 23-24 | భువన కరణం |
| 25 | మన సంపదలు |
| 26 | ఐక్యవేదిక విశేషాలు |



## నా ఆలోచన లో శిష్టకరణ సంఘాలు

నాకు తెలిసి ఈ శతాబ్దంలో రెండవ దశాబ్దం శిష్టకరణ జాతి కొంతవరకు చైతన్యం పొంది ప్రజాస్వామ్యం నిజ స్వరూపాన్ని తెలుసుకొని అడుగులు వేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ దశాబ్దం లో కొన్ని వందల శిష్టకరణ సంఘాలు ఏర్పడటం దీనిని సూచిస్తుంది, అయితే ఈ చైతన్యం ఇంకా పరిమితంగానే ఉంది, ఇంకా శిష్టకరణ సంఘాలు ప్రజాస్వామ్యం ముసుగులో ఉన్న రాచరికాన్ని మాత్రమే చూసే విదంగా కార్యక్రమాలు చేస్తున్నారు. వాళ్ళ కార్యక్రమాలో పంచాంగాలు, క్యాలెండర్లు, నిత్యావసర వస్తువపంపిణీ సేవలు, వివాహ వేదికలు, కార్తీక సమారాధనలు, కొంతమంది పేదలకు చేయూతలు, యువతకు ఉద్యోగ ఉపాధి సాహిత్య రంగాలలో మన వారిని ప్రోత్సహిస్తూ, అలాగే వివిధ కళా రంగాలలో చిన్నార్ల కి ప్రోత్సహిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి హృదయపూర్వక ధన్యవాదములు లతో పాటు వ్యక్తి పూజలు, సన్మానాలు లకే పరిమితం అవుతున్నారు,

ప్రజాస్వామ్యం లో మౌలిక అంశాన్ని మరియు ప్రజాస్వామ్యం నిజమైన ఆయుధం 'ఓటు' కు శిష్టకరణ జాతి ఇంకా పదును పెట్టలేదు. మనం రాచరికం లో లేము అనేది గుర్తించాలి వ్యక్తి పూజలు మానేయాలి, ఓటు ను సంఘటితం చేసి, దానిని పదునైన ఆయుధంగా తయారు చేసి ప్రజాస్వామ్యం లో వాడితేనే శిష్టకరణ జాతి, నిజంగా ప్రస్తుత ప్రజాస్వామ్య సమాజంలో స్వయం ప్రతి పత్తి తో ఎటువంటి శిష్టకరణ కుటుంబ సహకారం లేకుండా, వృత్తి, విద్య, ఉద్యోగ ఆర్థిక, రాజకీయ రంగాలలో తన స్థానాన్ని పదిలం చేసుకుంటుంది, లేదంటే, భవిష్యత్ లో శిష్టకరణ జాతి ఈ ప్రజాస్వామ్యం అనే ఆటలో ప్రేక్షక పాత్రకు మాత్రమే పరిమితం అవుతుంది,

ఇలాంటి పరిస్థితి కనుక భవిష్యత్ లో నిజంగా వస్తే ఇపుడు నడుస్తున్న శిష్టకరణ సంఘాలు, శిష్టకరణ నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా దానికి కారణం అవుతారు, కాబట్టి ఇప్పటికి అయినా శిష్టకరణ సంఘాలు, నాయకులు శిష్టకరణ జాతిని మేల్కొలిపి ప్రజాస్వామ్యం లో "ఓట్" పవర్ ను శిష్టకరణ జాతికి ఎంత అవసరం అనే విషయాన్ని తెలియచేసి, శిష్టకరణ జాతి లో అర్హులైన ఓట్లు వందకు వంద శాతం పోలింగ్ కు వెళ్లి వేసేవిదంగా శిష్టకరణ సంఘాలు శిష్టకరణ జాతిని చైతన్యం చేసే కార్యక్రమాలు చేయాలి, లేకుంటే భవిష్యత్ శిష్టకరణ సమాజం ప్రజాస్వామ్య మనుగడ చాలా కష్టం, ధన్యవాదములు.

*- హరిబాబు బలివాడ*





## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురించి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంతర్జాతీయ పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటే అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురించ బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## శిష్టకరణ యువత సాధికారత కొరకు సెమినార్ - విజయవంతం

హైదరాబాద్‌లో 1-5-2022న విజయవంతంగా సెమినార్‌ని నిర్వహించినందుకు శిష్టకరణ ఐక్య వేదిక, లేఖ బృందానికి అభినందనలు.

కార్యక్రమంలో అతిధులు గా శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు, మాజీ చీఫ్ సైంటిస్ట్ ఒడిస్సా రాష్ట్ర సీఎస్ ఐఆర్ *డాక్టర్ రఘుపాత్రుని భీమా రావు, ఇస్రో శాస్త్రవేత్త డీవీఆర్ మూర్తి, శిష్ట కరణ సంక్షేమ సంఘం సభ్యులు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శిష్టకరణాలు పాల్గొన్నారు.

శ్రీ పక్కి దిలీప్ శంకర్ పట్నాయక్ తమ అద్భుత పదజాలం తో వాఖ్యత(యాంకర్) గా వ్యవహరించారు.

1 మే, 2022న జరిగిన సెమినార్ సెషన్‌ల సారాంశం

1) ప్రేరణ సెషన్

ప్రారంభ సెషన్ తర్వాత, యువతలో మరియు ముఖ్యంగా మన కమ్యూనిటీ యువతలో వ్యవస్థాపకత యొక్క ఆవశ్యకతను ఎత్తిచూపుతూ డాక్టర్ బలివాడ మల్లేశ్వర్ రావు దీనికి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. అని

దశాబ్దాల క్రితం, పాఠశాలలు లేదా కళాశాలల్లో వ్యవస్థాపకతపై పాఠ్యప్రణాళిక లేదు మరియు వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబాలు ఉన్న కొందరు వ్యాపారం/సంస్థలను ఎంచుకునేవారు. ప్రస్తుత రోజుల్లో, MSMEల రూపంలో వ్యవస్థాపకత కోసం ప్రభుత్వం నుండి మరింత సాంకేతిక అభివృద్ధి మరియు ప్రోత్సాహంతో ఎంటర్‌ప్రైజ్/వ్యాపారాన్ని ప్రారంభించే పరిస్థితి మారింది. ఈ తరుణంలో, తమ పిల్లలకు వ్యాపారాన్ని చూసే ఎంపికల గురించి అవగాహన కల్పించడం తల్లిదండ్రుల బాధ్యతలో భాగం. సంస్థలు. యువత వ్యాపారం/సంస్థలను ప్రారంభించడం, మన ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడటంలో గణనీయమైన సహకారం అందజేస్తుంది మరియు యువతలో నిరుద్యోగులుగా కాకుండా గుణాత్మకమైన జీవన ప్రమాణాలను అందిస్తుంది.

వ్యాపారవేత్తకు అవసరమైన లక్షణాలు, ధైర్యం, సంకల్పం, అభిరుచి మరియు తగిన ఆర్థిక వనరులతో మార్కెట్ అవసరాలు మరియు పర్యావరణం లభ్యత కోసం వ్యాపార ఫలితాల ఆలోచనను అంచనా వేయడానికి మంచి వ్యూహాత్మక ప్రణాళిక మరియు సాధ్యత అధ్యయనం. వ్యవస్థాపకత ప్రోత్సాహం కోసం IKYA VEDICA మరిన్ని కార్యక్రమాలను ముందు, ముందు చేస్తుందని ఆశిద్దాము.

2) వ్యవస్థాపకులకు NIMSME మద్దతు

NIMSME నుండి శ్రీ సూర్య ప్రకాష్ గౌడ్ NIMSME చేకూర్చే సౌకర్యాలు మరియు మద్దతు గురించి వివరించారు. ni-msme క్యాంపస్‌లోని మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలు అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా ఉన్నాయి. అవి ఇన్స్టిట్యూట్ యొక్క ప్రతి కార్యాచరణ మరియు లక్షణానికి అర్హత కలిగించే సహజ శ్రేష్ఠతను ప్రతిబింబిస్తాయి

అవసరమైన నైపుణ్యాలను అందించడానికి ప్రభుత్వ పథకాలకు అనుగుణంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇన్‌స్టిట్యూట్ శిక్షణా కార్యక్రమాలను అందిస్తుంది మరియు MSMEల శిక్షణ మరియు అభివృద్ధి కోసం పర్యావరణ వ్యవస్థను కవర్ చేయడానికి పాఠశాలలు మరియు కేంద్రాల రూపంలో సహాయక విధులతో కన్సల్టెన్సీ నిర్వహించబడుతుంది. అన్ని వివరాలను వారి వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు..

https://www.nimsme.org

IKYA VEDIKA యువజన వికాస కార్యక్రమాలకు NIMSME తరపున శ్రీ సూర్య ప్రకాష్ గౌడ్ తమ మద్దతు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

3) KVIC పరిచయము

( ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్)

KVIC నుండి శ్రీ భుజంగ రావు వ్యవస్థాపకులకు KVIC యొక్క మద్దతు మరియు విధులను వివరించారు.

అవసరమైన చోట గ్రామీణాభివృద్ధిలో నిమగ్నమైన ఇతర ఏజెన్సీలతో సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఖాదీ మరియు ఇతర గ్రామ పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల ప్రణాళిక, ప్రచారం, సంస్థ మరియు అమలుతో KVIC బాధ్యత వహిస్తుంది.

KVIC అనేది ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (PMEGP) అమలుకు నోడల్ ఏజెన్సీ. ఇది క్రెడిట్-లింక్డ్ సబ్సిడీ పథకం, ఇది గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వ్యవసాయేతర రంగంలో మైక్రో-ఎంటర్‌ప్రైజ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధిని సృష్టించే లక్ష్యంతో ఉంది. ఇది కేంద్ర రంగ పథకం.

4) శంషాబాద్‌లో స్వయంగా మొక్కతో శ్రీ కనకాద్రి అనే వ్యవస్థాపకుడు పండ్లు & కూరగాయల సోలార్ డీహైడ్రేషన్‌పై తదుపరి సెషన్ బిజినెస్ ఆఫర్ మరల రిహైడ్రాషన్ ద్వారా ఎలా సహజాము గా చేసి మార్కెటింగ్ చేయవచ్చో వివరించారు...ఆయన తెచ్చిన ప్రొడక్ట్స్ అందరిని ఆకట్టుకున్నారు.

5) డాక్టర్ ఆర్ భీమారావు శ్రీ డి వి కృష్ణారావు, శ్రీ D. R. వెంకట రమణ మూర్తి, శ్రీ డొంకాడ అనంత ప్రసాద్, శ్రీ మోటూరి నారాయణ రావు మరియు సెమినార్ నిర్వాహకుల సంక్షిప్త ప్రసంగాలు ఉన్నాయి.

మన శిష్టకరణాలు ఏ విధము గా వ్యాపార రంగం లో ఎదగవచ్చో తెలియచేశారు.

శ్రీ కృష్ణా రావు మాట్లాడుతూ ఈ విధమైన కార్యక్రమాలకు ఆల్ ఇండియా లెవెల్ లో చేయడానికి తమ సహాయ సహకారాలుఎల్లప్పుడూ ఉంటాయని తెలియ చేసారు.

6) మొత్తం సెమినార్‌కు దాదాపు 40 మంది శిష్టకరణ ఉత్సాహికులు హాజరు అయ్యారు వారు తమ వివిధ సందేహాలను నివృత్తి చేయడంలో అతిథి వక్తలతో పరస్పర సంభాషణల తో, సందేహాలు నివృత్తి చేసుకుని చురుకుగా పాల్గొన్నారు. ఉదయం రెండు రకాల అల్పాహారం తో, మధ్యలో చల్లని, చిక్కని మజ్జిగ తో నాన్ వెజ్ లంచ్ తో ఏర్పాట్లు ఆహ్లాదపరిచాయి.

ఆన్లైన్ గూగుల్ లింక్ ద్వారా కూడా చాలా ప్రేక్షకులు వీక్షించారు.

ఐక్య వేదిక బృందం ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ప్రధాన స్పాన్సర్ గా డాక్టర్ రఘుపాత్రుని భీమారావు (భువనేశ్వర్), సహా స్పాన్సర్స్ గా శ్రీ మహేశ్వర్ నాగుమంత్రి (భిలాయి) మరియు శ్రీ కరకవలస రవి ( హైద్రాబాద్), శ్రీ బలివాడ మల్లేశ్వర్రావు (హైద్రాబాద్).

అతిథుల ఎంపిక, వేదిక, ప్రణాళిక మొదలగు లోజిస్టిక్స్ కు శ్రీ మంత్రి నర్సింహారావు, శ్రీ దశమంత్రి నరేష్, శ్రీ నరహరి శేఖరమంత్రి, సాంకేతిక(టెక్నికల్) సహాయం శ్రీ డబ్బీరు సురేష్, శ్రీ డబ్బీరు చంద్రమౌళి, , సమన్వయకర్త గా శ్రీ జె. వి.చంద్రబాబు ల తో సదస్సు విజయవంతమైంది. ముఖ్యంగా మన శిష్టకరణం సంఘం నుండి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇన్‌పుట్‌లను అందించడం కోసం వృత్తిపరమైన పద్ధతిలో తమ సమయాన్ని వెచ్చిస్తూ ఈ విలువైన సెమినార్‌ని ఏర్పాటు చేసినందుకు వారికి ప్రశంసలు అవసరం.

ఇటువంటి కార్యక్రమాలు మరిన్నీ భవిష్యత్తు లో ఏర్పాటు చేసి శిష్టకరణ అభ్యున్నతి కి తోడ్పడుదాము.

— శిష్టకరణ ఐక్యవేదిక హైద్రాబాద్






# సమాజ వార్తవాహిని

## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ ప్రథమ వార్షికోత్సవం

మన శిష్ట కరణ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ప్రారంభించి నిర్విఘ్నంగా ఒక సంవత్సరం పూర్తిచేసుకొని ఈ 12 నెలలలో 12 ఈవెంట్స్ పూర్తిచేసుకొని పన్నెండు మంది పేదకుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ దిగ్విజయంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా లేఖ తరుపున అడ్మిన్స్ శ్రీ పక్కి ఉమామహేశ్వర్ మరియు శ్రీమతి సంజుక్తా మరియు గ్రూప్ సభ్యులకు ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



## సివిల్స్ పరీక్ష లో శిష్టకరణ ప్రతిభ

సివిల్స్ లో రాజమహేంద్రవరం కు చెందిన శిష్టకరణ యువకుడు ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా సివిల్ ర్యాంక్ 99 సాదించాడు. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కీర్తి పతాకాన్ని ఎగుర వేశాడు. నగరానికి చెందిన తరుణ్ పట్నాయక్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సివిల్ పరీక్షలు 99వ ర్యాంకు సాధించి సాధించారు. ఎల్ఐసీలో క్లర్కుగా పనిచేస్తున్నశ్రీ రవి కుమార్ పట్నాయక్, వైజాగ్ ఫుడ్స్ లో డైరెక్టర్ గా పని చేస్తున్న శ్రీమతి శారదా రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడైన తరుణ్ పట్నాయక్ మొదటినుంచి విద్యలో ప్రతిభ చూపించేవాడు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు జస్వీర్ ఉన్నత పాఠశాలలోను, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు కే.కే. గౌతమ్ స్కూలోను, ఇంటర్మీడియట్ కే.కే. ఆర్ చైతన్య రామన్ భవన్ లో విద్యనభ్యసించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ను ఐ.ఐ.టి, గోహతి లో చదివారు. ఈ ఏడాది నిర్వహించిన సివిల్స్ పరీక్షలో దేశవ్యాప్తంగా 99 వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. వీరోలి “లేఖ"హృదయపూర్వక అభినందన; వీరు సమంజ శ్రేయస్సు తో పాటు శిష్టకరణ అభ్యున్నతి కి పాటుపడతారని ఆశిస్తున్నాము.



## డా. భీమారావు విజయవాడ లో ఆత్మీయ సమ్మేళనం

ప్రముఖ విజ్ఞాన శాస్త్రనిపుణులు గౌరవనీయులు Dr. శ్రీ రఘుపాత్రుని భీమా రావు (భువనేశ్వర్) విజయవాడ వచ్చిన శుభసందర్భంగా, కృష్ణా జిల్లా శిష్టకరణం సంఘం తరపున సాదరంగా, సవినయంగా వారి గౌరవార్ధం మన జిల్లాలో గల అతి ముఖ్య మన శిష్టకరణం సంఘ ప్రముఖులతో సమావేశం సాయంత్రం 7 గంటలకు, విజయవాడ గాంధీనగరం అలంకార్ హొటల్ లో సమావేశం ఏర్పాటుచేయడం జరిగినది. ఈ సమావేశంలో వారి సుదీర్గ అమూల్య విజ్ఞానాత్మక సందేశాన్ని, వారి అనుభవాల సారాంశాన్ని, వారుచేస్తున్న సామాజికసేవా కార్యక్రమాలని తెలియజేశారు. ప్రేమపూర్వకంగా కొంతమంది కుటుంబ సభ్యులతో కలవడం జరిగినది. ఈ ఆనందదాయక కార్యక్రమం కృష్ణా శిష్టకరణం సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రధాన కార్యదర్శి శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్వశ్రీ P.రాధాకృష్ణ పట్నాయక్ (Int inspector), R. రామకృష్ణ పట్నాయక్, రమేష్ పట్నాయక్ (Rtd. Tahsildar) N. రాజశేఖర్ (Ele. dept officer), V కృష్ణ బాబు (SI), G. తిరుపతి రావు (SI Rly), D. వరప్రసాద్ (Rtd. Rly officer) & అల్లిన చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.



## కథా కదంబం గ్రూపులో ఔత్సాహికులకు ఆహ్వానం

మనలోని కథకులను వెలుగులోకి తేవాలనే ఆశయంతో "కథాకదంబం" అనే కొత్త గ్రూపుని ప్రారంభించాము.

మీలో కథలపట్ల ఉత్సాహం ఉన్నవాళ్లు ఆ గ్రూపులో చేరవచ్చు. అనుభవజ్ఞుల పర్యవేక్షణలో మీలోని కథకునికి సలహాలు సూచనలు అందజేయడానికి కృషి చేస్తాము.

అభివృద్ధి పథంలో ఎదగడానికి మంచి అవకాశం. నియమాలు తప్పనిసరిగా పాటిస్తూ...

మంచి కథా రచయితగా ఎదగాలంటే... సంప్రదించవలసిన నా సెల్ నెంబర్

94403 26093.

గౌరిప్రసాదరావు కరకవలస.

నా వాట్సాప్ గ్రూప్‌లో చేరడానికి ఈ లింక్‌ని అనుసరించండి:

https://chat.whatsapp.com/BQW2t8kRJXIHins5wfcxqd





మన శిష్టకరణ చిత్రకారులు శ్రీ కె. పి. పట్నాయక్ అద్బుతముగా వేసిన ఉగాది లక్ష్మి చిత్రలేఖనం.

లేఖ అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## 'మీడియా మ్యూసింగ్స్' ఆంగ్ల రచన విడుదల

శ్రీ కాకుళం జిల్లా రాజాం పట్టణ వాస్తవ్యురాలు, మన శిష్టకరణం యువ విద్యావేత్త చి. డా. మౌనిక ఉరిటి (శ్రీ ఉరిటి వాసుదేవరావు గారి అమ్మాయి) గారు జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ లో డిగ్రీలు... డాక్టరేట్ సాధించారు. వీరు చాలా మంచి పుస్తకాలు రచించారు. వీరు రచయిత్రిగా అమెజాన్. కాం లో కూడా వీరి రచనల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీరు బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆంగ్ల కవితలు, ఆంగ్లంలో వ్యాసాలు వ్రాసారు. లేటెస్టుగా "మీడియా మ్యూజింగ్స్ " అనే పుస్తకం ఆవిష్కరణ జరిగింది. వీరు ప్రముఖ విద్యావేత్తలతో కలిసి సహరచయితగా చాలా పుస్తకాలు రచించారు. వీరు మన శిష్టకరణాలలో ప్రముఖవ్యక్తి అవడం మనకు గర్వకారణం. వీరికి అభినందనలు, ఆశీస్సులతో శుభాకాంక్షలు తెలియజేద్దాం.



## గ్రామదేవతలు పై అధ్యనం కు డాక్టరేట్ ప్రదానం



విజయనగరం జిల్లా చీపురుపల్లి పట్టణం వంగపిల్లిపేట వాస్తవ్యులు శ్రీ కుప్పిలి సీతారామరాజు గారి కుమారుడు, స్థానిక సత్యరామా డిగ్రీకాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్న మన శిష్టకరణ విద్యావేత్త డాక్టర్ కుప్పిలి వెంకట సురేష్ కుమార్ గారికి 18-4-2022 నాడు గుంటూరులో జరిగిన స్నాతకోత్సవంలో విజయనగరంజిల్లాలోని గ్రామదేవతలు-సామాజిక చారిత్రక అధ్యయనం అంశంపై పరిశోధనచేసినందుకుగాను ఆచార్య నాగార్జునా యూనివర్శిటీ వారు డాక్టరేట్ ను ప్రదానంచేసినారు. వీరికి 'లేఖ' అభినందనలు.

## జాతీయ ప్రతిభ పోటీ లో విజేత



మాస్టర్ డబ్బిరు రక్షిత్ సాయి తెలంగాణ రాష్ట్రం 2వ ర్యాంక్‌ను పొందారు మరియు 9వ తరగతి, TRSMA జాతీయ స్థాయి టాలెంట్ టెస్ట్ 2022లో 10000.00 నగదు బహుమతిని గెలుచుకున్నారు. చి.రక్షిత్ మరియు అతని తల్లిదండ్రులకు లేఖా అభినందనలు తెలిపారు.

## జయమ్మ పంచాయతీ మూవీ లో...

మన శిష్టకరణ ఆడపడుచు శ్రీమతి శివం జ్యోతి పట్నాయక్ హీరోయిన్ తల్లి పాత్ర పోషించారు. (కూరగాయలు కట్ చేస్తున్న ఫోటో లో ఉన్నారు గమనించగలరు)

శ్రీమతి. శివం జ్యోతి పట్నాయక్ కు ఎండాడ బ్రాంచ్ కార్యవర్గ కుటుంబ సభ్యులందర తరఫున... హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

సుమగారితో ఒక సన్నివేశంలో మన శిష్టకరణకవి



పార్వతీపురం వాస్తవ్యులు శ్రీ పక్కి రవీంద్రనాథ్

వెనుక బ్యానరులో కనిపిస్తున్న నటుడు మన శిష్టకరణనటుడు శ్రీ దామోదరపాత్రుని భువన్

నటిగా మంచి పేరు రావాలని, మరెన్నో చిత్రాల్లో నటించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న లేఖ.





## తెలుగుదేశం శిష్టకరణ కన్వీనర్ గా నియామకం

మచిలీపట్నం మున్సిపల్ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా, మచిలీపట్న తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ప్రతినిధిగా, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్గా, అచంచలమైన సేవాభావంతో ఎదిగి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శిష్టకరణ కమ్యూనిటీ కన్వీనర్గా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతుల మీదగా ఈ పదవి చేపట్టిన మన శిష్టకరణ నాయకులు శ్రీ అక్కుమహంతి రాజా కు 'లేఖ' హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తుంది.



## ప్రెసిడెంట్, ఆల్ ఇండియా గార్డ్స్ అసోసియేషన్



శ్రీ నాగుమంత్రి మహేశ్వర్, భిలాయి మరోసారి ప్రెసిడెంట్, అల్ ఇండియా గార్డ్స్ అసోసియేషన్, ఇండియన్ రైల్వేస్ లో ఎన్నిక అయ్యారు. వీరికి "లేఖ" అభినందనలు.

శ్రీ మహేశ్వర్ శిష్టకరణ ఐక్యవేదిక ఫౌండర్ సభ్యులు.

## ప్రపంచ మాథ్స్ ఒలింపియాడ్ లో బంగారు పతకం




శ్రీ ఎమ్. రామకృష్ణ రావు, శ్రీమతి ప్రమీల రాణి మరియు శ్రీ బి.శివప్రసాద్, శ్రీమతి విజయలక్ష్మి లు చి. శ్రేయన్ కు అభినందనలు తెలియచేస్తున్నారు. చి. శ్రేయన్ శ్రీ బలివాడ కళ్యాణ్ చక్రవర్తి, శ్రీమతి దీప్తి, హైదరాబాద్ ల ప్రధమ కుమారుడు. చి. శ్రేయన్ ఈ మధ్య జరిగిన 'ఇంటర్నేషనల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్' లో స్కూల్ లెవెల్ లో బంగారు పతకం, ఇంటర్నేషనల్ లెవెల్ లో 43 వ రాంక్ సాధించినందుకు అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## శ్రీ జగన్మోహన్ రావుకు గవర్నర్ సేవా పురస్కారం

శ్రీకాకుళం రెడ్ క్రాస్ ద్వారా అత్యుత్తమ సేవలు అందించినందుకు 8మే ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భముగా రాజభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మెన్ శ్రీ పోలుమహంతి జగన్మోహన్ రావుకు "సేవ పురస్కారం" ను గవర్నర్ రాష్ట్ర రెడ్ క్రాస్ అధ్యక్షుడు బిశ్వభూషన్ హరిచందన్ ప్రదానం చేశారు.



## డా. గోవిందరావు కు సత్కారం

విజయనగరం పట్టణంలోని గురజాడ కళాక్షేత్రంలో 30-4-2022న జరిగిన కార్యక్రమంలో ఏపీ గ్రంథాలయ సంఘం శ్రీకాకుళం జిల్లా విభాగం అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ డబ్బీరు గోవిందరావు గారిని గడిచెర్ల ఫౌండేషన్ అవార్డుతో సత్కరించారు.




## చి. భార్గవి కి ICWA/ICAI పలు పతకాలు

ICWA/ICAI ద్వారా 30-4-2022న కోల్‌కతాలో జరిగిన కాన్వకేషన్‌లో ఆలిండియా 3వ ర్యాంక్ పొందినందుకు విజయనగరం జిల్లాలోని గరివిడికి చెందిన శ్రీ జివి రమణ మూర్తి గారి కుమార్తె చి. గాండ్రేటి VSSM భార్గవికి అభినందనలు. కాన్వొకేషన్‌లో ఆమెకు 2 బంగారు పతకాలు, 1 ప్లాటినం పతకం లభించింది.

గరివిడికి చెందిన శ్రీ గండ్రేటి వెంకట శ్రీనివాసరావు (ప్రస్తుతం వైజాగ్‌లో స్థిరపడ్డారు) ఆమెకు బాబాయ్.



## ఆరంజ్ కౌంటీ ఫెయిర్ లో చి. అఖిలేష్ కి ప్రశంసలు

ఆరంజ్ కౌంటీ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్, లాస్ ఏంజెలెస్, యూ. ఎస్. ఏ లో పాల్గొని పలు అవార్డులు అందుకున్న శ్రీ కుప్పిలి విజయ శేఖర్, పద్మజల రెండవ కుమారుడు చి. కుప్పిలి అఖిలేష్ కి "లేఖ" అభినందనలు.



## శ్రీ ప్రభాకర్ కు ఘనసన్మానం

30-4-2022 శనివారం నాడు విశాఖపట్నంలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శ్రీరంగం శ్రీనివాసరావుగారి 112వ జయంతి సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి శతాధిక కవి సమ్మేళనంలో మన శిష్టకరణ కవివరేణ్యులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ కు ఘనసన్మానం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, నతివాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నవావధానం లో పృచ్ఛకుని గా శ్రీ ప్రభాకర్

13-5-2022 నాడు విశాఖపట్నం లలితాపీఠంలో డాక్టర్ మీగడ రామలింగస్వామి గారి సంగీతం నవావధానం లో పృచ్ఛకునిగా పాల్గొన్న మన శిష్టకరణప్రముఖ సాహితీవేత్త విశాఖపట్నానికి చెందిన శ్రీ శేఖర మంత్రి ప్రభాకర్ గారు. ఫోటోలో కుర్తాళం పీఠాధిపతి శ్రీ ప్రసాదరాయకులపతి, అవధానం చేస్తున్న డాక్టర్ మీగడ రామలింగస్వామి, డాక్టర్ డి వి సూర్యారావు, శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్, శ్రీమతి ఉండవిల్లి సుజాతామూర్తి తదితరులున్నారు.



## సర్టిఫైడ్ డైనమిక్ కౌన్సెలింగ్ థెరపిస్ట్ అవార్డు

శ్రీ రాజమహంతి రవిశంకర్ పట్నాయక్, కాకినాడ బలభద్రపురం లోగల సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ \ఎడ్యుకేషన్ (CIFE) నందు అసిస్టెంట్ ఛీఫ్ టెక్నికల్ ఆఫీసరు గా పదవీవిరమణ చేసిన వీరికి చెన్నైకి చెందిన EMOCARE/GTCCO సంస్థ వారు సర్టిఫైడ్ డైనమిక్ కౌన్సెల్లింగ్ థెరపిస్ట్ (Certified Dynamic Counselling Therapist) గా అవార్డుని అందజేసినందుకు అభినందనలు తెలియజేద్దాం.




## వెయిట్ లిఫ్టింగ్ పోటీలో విజేతగా చి. అంకిత

చెన్నైకి చెందిన చి. అంకిత అరవిందన్ తన విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలో విజేతగా నిలిచింది. బెంగుళూరులోని బ్యాక్‌స్ట్రీట్ బెవర్లీ కాఫీ షాప్ యాజమాన్యం ద్వారా ఈ ఈవెంట్‌కు స్పాన్సర్‌లలో ఆమె కూడా ఒకరు. ఆమె శ్రీమతి జయంతి డబ్బిరు మరియు శ్రీ అరవిందన్ కుమార్తె.



# కీర్తి కిరీటాలు

## అరుదైన గౌరవం

2020-21 సంవత్సరానికి చేసిన సేవాకార్యక్రమాలకు గాను శ్రీకాకుళంజిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ అయిన శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు గారికి ఈరోజు కి 17-5-2022 నాడు కేంద్రప్రభుత్వబంగారుపతకం వర్చువల్ గా అందజేయడం జరిగింది. మన రాష్ట్రంనుంచి వీరొక్కరే ఈ పతకానికి ఎన్నికయారు. వీరికి అభినందనలు.



## లాజిస్టిక్స్ లో గణనీయ కృషి







ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సప్లయ్ ఛైయిన్ మేనేజ్ మెంట్ నుంచి లాజిస్టిక్స్ లో "అవుట్ స్టాండింగ్ కంట్రిబ్యూషన్"కు గాను శ్రీ బి.ఆర్.బాబు ప్రత్యేక అవార్డును అందుకున్నారు.

## మెంటార్ షిప్ వర్కుషాప్‌కు రేగడి విద్యార్థి

మే 11 నుంచి 14వరకు హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి మెంటార్‌షిప్ వర్కుషాప్‌కు రేగీడి ఉన్నత పాఠశాల విద్యార్థి పి. అక్షయ్‌కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయిని శ్రీమతి బి. ఉమామహేశ్వరిలు హాజరయ్యారు. భారతీయ శాస్త్రసాంకేతికమండలి ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరిలో ఆన్‌లైన్ వేదికగా జరిగిన ఇన్‌స్పైర్ సైన్సు రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో ఈ విద్యార్థి చేసిన మల్టీలెవల్‌ఫార్మర్ (ఫ్రెండ్లీ మిషన్ ప్రాజెక్టు జాతీయస్థాయికి ఎంపికైంది. ఈ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఐఐటీ హైదరాబాద్‌లో మూడు రోజులపాటు సెమినార్ నిర్వహించారు. విద్యార్థి, ఉపాధ్యాయినికి ధ్రువపత్రాలు అందజేశారు.




## "తానా" గేయ తరంగాలు లో శిష్టకరణాలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహించిన "తానా గేయ తరంగాలు" కార్యక్రమంలో శ్రీ కుప్పిలి వెంకట రాజారావు మరియు శ్రీ రావుపల్లి రాజశేఖర్‌లు పాల్గొన్నారు.







## అమెరికా స్కూల్ కవితల పోటీలో మొదటి బహుమతి

డాక్టర్ అరణి పట్నాయక్ మరియు డాక్టర్ మనోజ్ పట్నాయక్ ల కుమారుడు చి. శ్రీనంద్ అమెరికా లోని మిడిల్ స్కూల్ లో జరిగిన కవితల పోటీలో మొదటి స్థానాన్ని గెలుచుకున్నాడు.



### Downfall

By Shrinand Patnaik
Dedicated to all who need this warning…

Here I thought I achieved eternal happiness.
Little did I know I was misled…
Listen carefully,
For this warning is one that must be heard.

I was young and led astray.
A few friends and I went away.
We went to an alley,
An alley that would produce our downfall.

We thought we were invincible,
But we were not.
One small bottle,
Day after day,
Can't hurt after all.
Right?
Wrong.

One small bottle,
Led to a world of happiness.
False happiness,
Filled with,
Pain,
Suffering,
Misery.

Led to a world of happiness.
False happiness,
Filled with,
Pain,
Suffering,
Misery.

As I grew old it was all I craved.
Drunken in the streets late at night.
My family disowned me,
My friends left me,
My heart grew lonely…

Now I sit in an ICU bed…
Fighting day, after day…
For a lost cause…

The disease in my liver,
Has reached its fourth and final stage…
The doctors say I have less than three months to live…

This is why,
Dear reader,
Listen to my warning carefully…

*Don't drink or you shall face your doom and maker…*

## సంపాదకీయం

# నమ్మకం

శిష్టకరణ బంధువులకు ఆత్మీయ లేఖ హృదయ నమస్సుమాంజలి

మన బంధాల్లో నమ్మకం చల్ల ముఖ్యమైన విషయం. ఆ విషయం గురుంచి ఒకసారి పరికిద్దాము.

*"నమ్మకం నడిపిస్తుంది, విశ్వాసం కాపాడి నిలబెడుతుంది."*



మనం ఎవరిని ఎంత వరకు నమ్ముతున్నామో మనకే సరియైన అవగాహన లేకుండా వ్యవహరిస్తుంటాము. అనవసరమైన అనుమానాలతో మంచి బంధాలను పాడు చేసుకుంటాము. అతిగా ఆలోచించే మనతత్వం కలిగినవారు రేపటి గురించి ఆలోచించి ఈ రోజును పాడు చేసుకుంటారు.*ప్రతి వ్యక్తి ప్రస్తుత కాలాన్ని సద్వినియోగ పరచుకోవాలి. ఈ భావంతో వ్యవహరించుకోగలిగితే ప్రతి రోజు ఒక ఆనందమైన రోజుగా గడుస్తుంది.*

అందుకు ఉదహరణగా భగవానుడు శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుని యొక్క మనస్తత్వాన్ని ఎలా పరీక్షించాడో చూడండి...కృష్ణుడు అర్జునుడితో ఆకాశంవైపు చూపి...'ఆ ఎగురుతున్న పక్షి పావురమే కదా ' అని అడిగాడు. అర్జునుడు "అవును కృష్ణా! అది పావురమే" అన్నాడు. మరికాసేపటికి కృష్ణుడు మళ్ళీ ఇలా అన్నాడు..."అబ్బే! అది పావురం కాదు గ్రద్దలా ఉంది చూడు చూడు."*అవును నిజమే! అది పావురం కాదు అది గ్రద్దనే కృష్ణా" అన్నాడు అర్జునుడుఅలా పలు రకాలుగ క్రుశ్నుదు మాత సరైనదని అర్జునుద్ అంగీకరిస్తె ద,అల్ ఎన్దుకని క్రుశ్ను ప్రశ్నిస్తె ,అర్జునుదు అన్నాదు

"ఓ సర్వాంతర్యామీ! నేను నిన్నే నమ్ముకుని బ్రతుకుతున్నాను. నువ్వు ఏదంటే నేనూ అదే! మీరు పావురమే కదా అన్నారు, నేను కాదు అంటే దాన్ని పావురంగా మార్చే శక్తి మీకు ఉంది."

'నాకు అన్నీ మీరే. మీ మాటే నాకు వేదం కృష్ణా!నమ్మకమే భగవంతుడే అర్జునుడి ప్రక్కన ఉండేలా చేసింది.*

"నా పేరు జపించి వేసిన రాళ్ళు తేలడం నిజమైతే నేను స్వయంగా వేస్తున్న రాళ్ళు ఎందుకు తేలడం లేదు? మునగడానికి కారణమేమిటి? నువ్వు చెప్పిన మాట అబద్ధం కాదా!!" అడిగాడు రాముడు. హనుమంతుడు వినయంగా చేతులు కట్టుకుని ఇలా అన్నాడు."రామచంద్ర ప్రభూ! మేము మిమ్ము మీశక్తిని నమ్మాము మీమీద నమ్మకంతో వేశాము మా నమ్మకం వలన అవి తేలాయి మీకు మీ శక్తి మీద నమ్మకం లేదు అనుమానంతో అపనమ్మకంతో రాళ్ళను వేశారు, అందుకే అవి మునిగిపోయాయి" అన్నాడు.*

"నమ్మకం విలువ అది. దేన్నైనా పూర్తి విశ్వాసం, నమ్మకంతో చేయాలి." మనం ఎవరినైనా నమ్మితే పూర్తి విశ్వాసంగా నమ్మలి. కొంత అనుమానం, సందేహాలు అనేవి ప్రారంభ దశలోనే నిర్ణయించుకోవాలి. ఒకసారి నమ్మకం కుదిరాక తిరిగి పరిపరి విధాలుగా ఆలోచనలు రాకూడదు. అది ఏ బంధమైన సరే విశ్వాసం, నమ్మకం ఉంటే ఆ మైత్రితో మంచి మేలును కలుగజేస్తుంది. పరిపూర్ణమైన నమ్మకంలో నారాయణుడు ఉంటాడు.

అలాగె మన శిశ్తకరన కుల బంధువులు కూడా ఒకరి మీద ఒకరు నమ్మకం ఏర్పరుచుకుని ముంచుకు సాగినట్లయితే ఐక్యత బలపడి, రాజకీయము గ ,సామాజికీకముగా ఎదిగి మన కుల అభ్యున్నతి కి పట్టుబడిన వారమవుతాము.

సర్వ శిష్టకరణ జన్ సుఖినోభవంతు

- జె.వి.చంద్రబాబు & టీం

## ముఖాముఖీ

# దృష్టి మరియు నిబద్ధతతో సాంకేతిక నిపుణుడు

***డేటా మరియు అడ్వాన్స్డ్ అనలిటిక్స్‌లో జాతీయ మరియు అంతర్జాతీయ ఫోరమ్‌లతో సుపరిచితమైన బలమైన సాంకేతిక నేపథ్యంతో శిష్టకరణంలో ఉన్న మరొక స్టార్‌ని లేఖ కనుగొంది. అతను బహుళ వ్యాపార వృద్ధిలో కీలకపాత్ర పోషించడం ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా అతిథి స్పీకర్ ఆహ్వానాలు వెల్లువలై వచ్చాయి. వృత్తిపరమైన కార్యకలాపాల మధ్య మన కమ్యూనిటీని మరచిపోకుండా, అతను మన కమ్యూనిటీకి ఎక్కువగా ప్రయోజనం చేకూర్చే కెరీర్‌పై వాట్సాప్ సమూహాన్ని నడుపుతున్నా రు. ఇప్పుడు మరేం మాట్లాడకుండా, గౌరీప్రసాద్ మార్కొండపట్నాయికుని గురించి మరింత తెలుసుకుందాం.***



**గౌరీప్రసాద్ మార్కొండపట్నాయికుని**

తండ్రి: రామకృష్ణారావు,

ఎఫ్‌సిఐలో మేనేజర్‌గా పనిచేసి రిటైరయ్యారు.

తల్లి: ప్రమీలా రాణి

స్వస్థలం: విశాఖపట్నం

***దయచేసి మీ గురించి మాకు చెప్పండి.***

మీరు ఇప్పటికే నన్ను బాగా పరిచయం చేశారని అనుకుంటున్నాను. నా బాల్యం శ్రీకాకుళం, విశాఖపట్నంలో గడిచింది. నేను B.E., MBA మరియు PGP లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మరియు మెషిన్ లెర్నింగ్ (ML) చేసాను. ) నేను బహుళ MNCలలో పని చేసాను మరియు ఈ రోజు నేను హైదరాబాద్‌లోని యాష్ టెక్నాలజీస్‌లో డెలివరీ, డేటా మరియు అడ్వాన్స్డ్ అనలిటిక్స్‌లో ప్రాక్టీస్ లీడర్‌గా పని చేస్తున్నాను.

నా ఉద్యోగం డేటా సంబంధితమై ఉంటుంది మరియు నేను డేటాను చెప్పినప్పుడు, నా ఉద్దేశ్యం DWH-BI, AI, ML, Azure GCP మరియు AWSలను కలిగి ఉన్న క్లౌడ్‌లోని డేటా. కంపెనీల కోసం పెద్ద ఖాతాలను పెంచుకోవడంలో నేను ముఖ్యమైన పాత్ర పోషించాను మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతిపెద్ద కస్టమర్‌లతో బలమైన సంబంధాలను ఏర్పరచుకున్నాను.

***మీరు మీ సమయాన్ని ఎలా నిర్వహిస్తారు?***

నేను టాస్క్‌లకు ప్రాధాన్యత ఇస్తాను, టీమ్‌ని సాధికారత కోసం డెలిగేట్ చేస్తాను మరియు సాధన కోసం 'నో' అని చెప్పడానికి వెనుకాడను.

***మీ సంఘం సేవల గురించి కొన్ని మాటలు చెప్పండి.***

సమాజానికి తిరిగి ఏదైనా అందించడంలో నేను ఆనందిస్తాను. నా మునుపటి కంపెనీలో, నేను గౌరవనీయ E.S.L నరసింహన్, A.P. గవర్నర్ నుండి చాలా గౌరవనీయమైన అవార్డును కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) పట్ల నా సహకారానికి పొందాను. మీరు చెప్పినట్లుగా, మన కమ్యూనిటీ సభ్యులు చాలా మంది కెరీర్ డెవలప్‌మెంట్‌పై నా వాట్సాప్ గ్రూప్ నుండి ప్రయోజనం పొందారు. మన యువకుల ప్రయోజనం కోసం మన కమ్యూనిటీ ప్రజలతో సహవాసం చేయడం నాకు సంతోషంగా ఉంది.

***మన యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి?***

కోవిడ్ తర్వాత, కనీసం ఐటీలో ఉద్యోగావకాశాల సంఖ్య పెరిగింది. కంపెనీలు కూడా వర్క్ ఫ్రమ్ హోమ్ ఆఫర్ చేస్తున్నాయి. ఇప్పుడు మిమ్మల్ని మీరు విశ్వసించడం మరియు లింక్డ్ఇన్ వంటి వివిధ ఛానెల్‌లను ప్రభావితం చేయడం మరియు అవకాశాల గురించి తెలుసుకోవడం మీ ఇష్టం. ఉద్యోగ నియామకాలతో కూడిన శిక్షణను అందించే అనేక సంస్థలు ఉన్నాయి. వాటిని అన్వేషించండి మరియు ఉద్యోగంలో మీకు మీరు సహాయం చేసుకోండి. దయచేసి మీరు మంచి ఉద్యోగంలో చేరడంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తుందని మర్చిపోకండి.

***లేఖ మరియు ఐక్యవేదిక వెబ్‌సైట్‌పై మీ అభిప్రాయం ఏమిటి?***

లేఖ మరియు వెబ్‌సైట్ రెండూ సానుకూల రీతిలో ప్రభావితం చేయడం ద్వారా మన సంఘం సభ్యులు మరియు ఇతర సంఘాల అవగాహనలను మారుస్తున్నాయి. లేఖ మరియు వెబ్‌సైట్ రెండూ మా కమ్యూనిటీని ఏకతాటిపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

***లేఖ అంచనా వేస్తుంది మరియు ఒకరోజు గౌరీ ప్రసాద్ గారు ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థ లాగా తన సొంత సంస్థని కలిగి ఉండాలని కోరుకుంటుంది. అతనికి అవసరమైన అన్ని నైపుణ్యాలు మరియు సంస్థ యొక్క మొత్తం కార్యకలాపాలను అమలు చేయడంలో అనుభవం ఉంది. విలువ జోడింపుగా, అతని జీవిత భాగస్వామి కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. మేము అతనికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.***

*ముఖాముఖీ-జె .వి.చంద్రబాబు*

*సంకలనం -మంత్రి నర్సింహారావు*

# బహిరంగ వేదిక

## పంచాంగం అంటే పవిత్ర "గ్రంథం"

ఉగాది వచ్చిందంటే పంచాంగాల సందడి. పంచాంగాల వెనుక ఎంతో తతంగం ఉంది ఒకసారి పరిశీలి

ఉగాది రోజు అనగానే పంచాంగ శ్రవణం గుర్తుకు వస్తుంది...మొట్టమొదట రాజ్య పూజ్యం, ఆదాయ వ్యయాలు చూసుకొని సంబర పడే వారు కొందరు అయితే, లబో దిబో మనే వారు కొందరు! కొన్ని వేల సంవత్సరాల నుండి పంచాంగం మనిషి జీవితం లో ముడి పడి ఉంది. పండుగలు పబ్బాలు శుభ, అశుభ ముహూర్తాలకు ప్రామాణికంగా చూసే పంచాంగం పంతులు గారితో చదివిస్తే అదే నమ్మకం గా భావించే వారు కోట్ల మంది ఉంటారు. తెలుగు సంవత్సరాల కాల గమనాన్ని కళ్ళకు కట్టి నట్టు చూపించడం వల్లే గ్రహణాలు, తిథులు, వారాలు నక్షత్రాలు మన కళ్ళ ముందు కనబడుతున్నాయి... అమావాస్య, పూర్ణిమ వెనుక పెద్ద తతంగం ఉంటుందని, ఉత్తరాయణం, దక్షిణాయనం గురించి సూర్య గమనాన్ని, చంద్ర యానాన్ని అక్షర క్రమంగా చెప్పే సిద్ధాంతులు ఉండడం వల్లే పంచంగానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. పంచాంగం అంటే తిథి, వారం, నక్షత్రం, కరణం, యోగం - ఈ ఐదు భాగముల కలయికే పంచాంగం ("పంచ"-"అంగం"). పంచాంగం దుర్ముహూర్తములు, శుభముహూర్తములు తెలుపుతుంది. పంచాంగములు రెండు రకాలు. చాంద్రమాన పంచాంగం (చంద్రుని సంచరణతో అనుసంధానమైనది), సూర్యమాన పంచాంగం (సూర్యుని సంచరణతో అనుసంధానమైనది) ఇవే సిద్ధాంత పండితులు తమ మేధస్సును ఉపయోగించి ఉపవాసాలు, ఆచారాలు, పండుగలు, పంచాంగము లో పొందు పరుస్తారు. హిందూమతం మరియు వేద జ్యోతిషశాస్త్రంలో ప్రత్యేక స్థానాన్ని ఈ పంచాంగ పేజీలో నిక్షిప్తం అవుతాయి.. ఈ స్వాభావిక భాగాల ఉనికి లేకుండా హిందూ మతం మరియు దాని ఆచారాలను ఊహించలేము. పండుగలు, పవిత్ర ఆచారాలు, ముహూర్తములు గురించి పంచాంగం సమగ్ర సమాచారాన్ని అందిస్తుంది. వీటితో పాటు, శుభ సమయ వ్యవధిని లెక్కించడానికి చౌగాడియా, హోరా, అభిజిత్, రాహు కాలం మరియు దో ఘాటి ముహూర్తము మొదలైన వాటికి సంబంధించిన సమాచారం కూడా ఇక్కడ లభిస్తుంది. రోజువారీ మరియు నెలవారీ పంచాంగము సహాయంతో, తేదీ, రోజు, నక్షత్రాలు, యోగాలు, కరణ మరియు సూర్యుడు మరియు చంద్రుల వరుసగా పెరుగుతున్న మరియు అస్తమించే సమయం గురించి పంచాంగం ద్వారా జ్ఞానం పొందవచ్చు! హిందూ మరియు భారతీయ క్యాలెండర్ సంవత్సరంలో వివిధ సంఘటనలు మరియు ముఖ్యమైన ఉత్సవాల గురించి నవీకరించబడుతుంది. వివిధ పండుగలు మరియు విధులను అర్థం చేసుకోవడానికి ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ సహాయంతో ఆధునిక పంచాంగం ద్వారా మీరు మీ స్వంత నగరం యొక్క ముహూర్తమును కూడా లెక్కించవచ్చు!

## నవ్వు ప్రభావం & ప్రభావితం

నవ్వు శాస్త్రీయ మరియు సామాజిక పరమితులను కలిగి ఉంటుంది. "జెలోటాలజీ" అనేది మానసిక మరియు శారీరక దృక్కోణం నుండి నవ్వు మరియు శరీరంపై దాని ప్రభావాలను అధ్యయనం చేస్తుంది. నవ్వు ఒత్తిడిని తగ్గించే "ఎండార్ఫిన్స్" అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది, హృదయ స్పందన రేటు, బీపీ, షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది. అందుకే నేడు నగరాల్లో నవ్వుల క్లబ్బులు చూస్తున్నాం. తెలుగులో "నవ్వు నాలుగు విధాల చేటు"అనే సామెత కూడా ఉంది. రావణుడిని వధించిన తరువాత, రాముడు సీతతో సహా తన కోటలో బహిరంగ సభలో కూర్చున్నాడు. సభ మధ్యలో లక్ష్మణుడు నవ్వాడు. సీతను ఒక సంవత్సరం పాటు వేరొకరి మందిరంలో ఉన్న తర్వాత తిరిగి తీసుకురావడమే లక్ష్మణుని నవ్వుకు కారణమని రాముడు భావించాడు. సీత కూడా అలాగే అనుకుంది. రాముని మిగిలిన కుటుంబ సభ్యులు కూడా అలాగే ఆలోచించారు. సీతను తిరిగి తీసుకురావడానికి కుటుంబ సభ్యులకు కూడా ఆసక్తి లేదని ప్రజలు భావించారు, అందుకే లక్ష్మణుడు నవ్వాడు. అకాల నవ్వు వెనుక కారణాన్ని నాలుగు రకాలుగా అన్వయించారు. 'నాలుగు' అనేది సామెతలోని వ్యంగ్య పదం, కానీ ఇక్కడ సంఖ్యాపరమైన అంశం కాదు. లక్ష్మణుని భార్య ఊర్మిళ 14 సంవత్సరాలు నిద్రించింది, తన భర్త నిద్రను కూడా తీసుకొని, తద్వారా లక్ష్మణుడు రాముడిని మరియు సీతను నిద్ర లేకుండా కాపాడాడు. అతను చాలా అంతరం తర్వాత మీటింగ్‌లో నిద్ర వస్తుంటే దాన్ని చూసి నవ్వుకున్నాడు. కాబట్టి, అకాల నవ్వు సమస్యలకు దారి తీస్తుంది.

మయసభలో, ద్రౌపది అయోమయంలో ఉన్న దుర్యోధనుడిని చూసి నవ్వింది మరియు ఇది ద్రౌపదిని బట్టలు విప్పి, గొప్ప మహాభారత యుద్ధానికి దారితీసింది. తెలుగు దూరదర్శన్‌లో, ఒక జాతీయ నాయకుడి ప్రమాదవశాత్తు మరణాన్ని చదువుతున్నప్పుడు తన ముఖంపై చిరునవ్వు ఉన్నందుకు ఒక న్యూస్ రీడర్ విమర్శలను ఎదుర్కొన్నాడు.

ఫిల్లిస్ డిల్లర్ ప్రకారం, చిరునవ్వు అనేది ప్రతిదీ నేరుగా సెట్ చేసే వక్రరేఖ. సబార్డినేట్‌లు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉన్నతాధికారుల చెడ్డ జోకులకు కూడా నవ్వుతారు. ఒక ఆశావాది మరచిపోవడానికి నవ్వుతాడు; నిరాశావాది నవ్వడం మర్చిపోతాడు. మనల్ని నవ్వించే మరియు నవ్వించే వ్యక్తులు తమ జీవితంలో తీవ్రమైన ఎదురుదెబ్బలు కలిగి ఉంటారనే నమ్మకం కూడా ఉంది. ఇక్కడ చార్లీ చాప్లిన్ చెప్పిన మాటలు నాకు గుర్తున్నాయి: "నాకు వర్షంలో నడవడం ఇష్టం, దానివలన నా కన్నీళ్లు ఎవరూ చూడలేరు". అవును, అతను జీవితంలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాడు, కానీ అతను చనిపోయే వరకు మమ్మల్ని నవ్వించాడు. నవ్వు లేని రోజు వృథా అని కూడా అన్నాడు. మన రోజును వృథా చేసుకోవద్దు. అన్నింటికంటే, నవ్వుకు ధర లేదు, కానీ దానికి విలువ ఉంది.

*--మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## ఉగాది – ఋతువుల పాఠాలు

చాలా శుభప్రదమైన రోజున వసంత ఋతువుకు స్వాగతం.
చెట్టు కొమ్మల నుండి కోకిల నన్ను పిలుస్తుంది.
కొత్త సంవత్సరం లేదా ఉగాది రోజు.
బ్రహ్మ తన మార్గాల్లో విశ్వాన్ని సృష్టించినప్పుడు.
సోమకాసురుడిని ఓడించాడు
వేదాలు తిరిగి బ్రహ్మకు చేరాయి.
చిట్ట అడవిలో ఉన్నప్పుడు
చింతకాయ రుచి.. విశ్రాంతి
జీవితం యొక్క రుచి, ఇది ఉత్తమమైనది.
పచ్చని కొమ్మలు ఎత్తుగా పెరిగిన
మామిడి చెట్టు విశ్రాంతి తీసుకుంటుంది
జీవితం యొక్క పుల్లని రుచిలా ఉంది.
ఉష్ణమండల ప్రాంతంలో ఉన్నప్పటికీ
పుష్టికరమైన, పొడవాటి చింతపండు
జీర్ణక్రియ ప్రక్రియను చల్లబరుస్తుంది.
అందులో
పచ్చి మిర్చి రంగరిస్తే
ఉత్తేజపరిచే మిరపకాయ, వెల్లుల్లి.
చెరకు రసం ఉడుకు టీ
ఏకాగ్రత అంటే
అంకితభావం, బెల్లం వంటి తీపి
ఉప్పగా ఉండే ఆప్లు వాసన
కన్నీళ్లతో నా కళ్లలో
వారు నా సహనాన్ని పరీక్షిస్తారు.
కానీ
అరటి పండు అన్నిటినీ బంధిస్తుంది
అన్ని పదార్థాలతో
మరియు
మెరుస్తున్న సొగసైనది.
నిజానికి విశ్వాన్ని ఏకం చేయడానికి.
చివరకు, ఎండిపోయింది
భూమి వర్షాలను స్వాగతించింది.
వేప పండ్లు సూక్ష్మంగా ఉంటాయి
కేవలం భూమి మీద పడి ముద్దాడుతాయి.
ఇవి నియంత్రణ పరివర్తనాలు
వేడి వాతావరణానికి.
అందరూ ఇళ్లను పూల దండల తో అలంకరించారు.
ఒక చెంచా నిండా పచ్చడి
రుచి గ్రంథాలు ని మేల్కొల్పుతుంది.
నోరూరించే రుచి తో, పండుగ శుభాకాంక్షలతో నిండిపోయింది.
ఉగాది మానవజాతి ఋతువులు నుంచి నేర్పిస్తుంది.
ఋతువులు నుండి నేర్చుకోవడం ఆనందం.
మీ అందరికి ఉగాది శుభాకాంక్షలు.

*–జగదేశ్వరి. పి*

## అంతర్జాతీయ మాతృ దినోత్సవం నేపథ్యం

తల్లిదండ్రులను దైవాలుగా భావిస్తూ ఆదరించే సంప్రదాయం భారత దేశంలో ఉంది. పాశ్చాత్య దేశాలలో పిల్లలు ఎదగగానే తల్లిదండ్రులను వదలిపెట్టి స్వతంత్రంగా జీవించడం ప్రారంభిస్తారు. అలాంటి సందర్భంలో అమ్మను రోజూ చూసుకునే ప్రరిస్థితులు లేకపోవడంతో అమ్మ కోసం ఒక్క రోజును కేటాయించాలని మాతృ దినోత్సవంను ఏర్పాటుచేసారు.

ముందు నలబై రోజులను "లెంట్ రోజులు" గా పరిగణిస్తారు. 17వ శతాబ్దంలో ఇంగ్లండ్ లో నలబై రోజులలోని నాల్గవ ఆదివారం నాడు తల్లులకు గౌరవపూర్వకంగా " మదరింగ్ డే " పేరిట ఉత్సవాలు జరిపేవారు. 1872లో అమెరికాలో జూలీయా వర్డ్ హోవే అనే మహిళ తొలిసారిగా ప్రపంచ శాంతి కోసం మాతృదినోత్సవం నిర్వహించాలని ప్రతిపాదించింది. బోస్టన్ లో సమావేశాలను కూడ ఏర్పాటుచేసింది. సివిల్ వార్ గాయాల స్మృతులను చెరిగిపోయేలా చేసేందుకు " మదర్స్ ఫ్రెండ్ షిప్ డే " నిర్వహించిన అన్నామేరాజెర్విస్ అనే మహిళ 1905 మే 9 నచనిపోయింది. ఆవిడ కూతురైన మాస్ జెర్విస్ మాతృదినోత్సవం నిర్వహించాలని బాగా ప్రచారం చేయడంతో పాటు తన తల్లి రెండవ వర్ధంతి సందర్భంగా మే నెలలోని రెండవ ఆదివారం నాడు మాతృదినోత్సవం నిర్వహించింది. అమెరికాలోనే తొలిసారిగా 1910లో వర్జీనియా రాష్ట్రంలో ఈ దినోత్సవం జరిపింది. జెర్విస్ చేసిన ప్రభావ ఫలితంగా 1911లో నాటికి అమెరికాలోని అన్ని రాష్ట్రాలలో ఈ దినోత్సవం జరపడం సంప్రదాయంగా మారింది. 1914లో నాటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ మాతృ దినోత్సవాలను అధికారికంగా జయపాలని నిర్ణయించడంతో పాటు ఆ రోజును జాతీయ సెలవు దినంగా ప్రకటించాడు. కాలక్రమేణా ప్రపంచ మంతా వ్యాపించి ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారం మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

"మదర్ ఆఫ్ గాడ్స్" గా పిలవబడుతున్న రియా దేవతకు నివాళి అర్పించే నేపథ్యంలో ఈ ఉత్సవాన్ని మొదటి సారిగా గ్రీస్ దేశంలో నిర్వహించారు.

*- గుంపస్వామి కరకవలస*
*విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు*
*విజయనగరం*

## వారసత్వ వర్ణాలు మరియు వృద్ధాప్య గందరగోళం

వారసత్వ వర్ణాలు మరియు వృద్ధాప్య గందరగోళం మధ్య పెరుగుతున్న వివాదం గురించి మన రచయితలు, యువకులు మరియు వృద్ధులు చాలా మంది భయాందోళనలకు గురవుతున్నారు. మన వారసత్వం వేడుకలు మరియు ఆనందాలు, ఆహ్లాదకరమైన నవ్వు మరియు ఉల్లాసాలతో నిండిపోయింది. కొత్త దుస్తులు, నగలు, స్వీట్లు మరియు చిరునవ్వులు, కుటుంబం మరియు స్నేహితులు. అయితే వృద్ధాప్యం సిండ్రోమ్ పొగ మరియు ఊపిరాడకుండా, అంతులేని పీడకల లాంటిది.

వృద్ధాప్యం మన జీవితంలో చివరి భాగం. యవ్వనం కోసం బాల్యాన్ని దాటినట్లే, మధ్యవయస్సుకు యవ్వనాన్ని దాటాం; మధ్య వయస్సు దాటి వృద్ధాప్యంలోకి అడుగు పెట్టింది. కానీ వృద్ధాప్యం జీవించడం అంత సులభం కాదు.

మేము అంగీకరించలేము కాని నిజం ఏమిటంటే మనం ప్రతి దశలో చనిపోతున్నాము మరియు కొత్త జీవితాన్ని ప్రారంభించాము. ఏదైనా రెండు దశల సారూప్యతలను ఊహించండి మరియు చెక్ చేయండి. ఏ మాత్రం తేడా ఉండకపోవచ్చు. ప్రతి దశ గుర్తించబడని కొత్త ఎపిసోడ్.

కాబట్టి, కొత్త మెరుగైన జీవితంలో చేరడానికి సంతోషంగా విడిచిపెట్టడానికి సిద్ధపడండి.

ఇపుడు మనం గడుపుతున్న కష్టమైన రోజులను ఒత్తిడికి గురిచేయకండి.

ప్రస్తుత గందరగోళాన్ని ఆనందాలుగా మార్చే మార్గాల గురించి మనం ఆలోచించవచ్చు.

*-రాజ్ కుమారి పాత్రో*
*రాయ్ పూర్*

## కీ.శే. పక్కి అప్పల నరసింహ కవి పద్యం

మన శిష్టకరణం ప్రముఖ కవులు కీ.శే. పక్కి అప్పలనరసింహకవి రాసిన కుమారా శతకం నుంచి ఒక చక్కని పద్యం...మాతృదినోత్సవం సందర్భంగా...మీ కోసం

ధరణీ నాయకు రాణియు
గురు రాణియు నన్నరాణి కులకాంతను
గన్న రమణి దనుగన్నదియును
ధరనేవురు తల్లులనుచు దలువు కుమారా!

- కుమార శతకం నుండి

ప్రతి వ్యక్తికి ఐదుగురు తల్లులు ఉంటారు.

1) కన్నతల్లి
2) పిల్లని ఇచ్చిన అత్తగారు
3) అన్నగారి భార్య వదిన
4) పరిపాలన చేసే చక్రవర్తి భార్య
5) గురువుగారి భార్య.. ఈవిడ పూజ్యమాత, జగదాంబతో సమానం.

ఈ ఐదుగురు తల్లులు పంచమాతలు..
వీరిని తప్పక పూజించవలసిందే..
సమానంగా చూడవలసిందే.
అంతర్జాతీయ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు

*-సదాశివుని లక్ష్మణ రావు*

# ఆలంబన క్షేత్రం

## విగ్రహావిష్కరణ, వస్త్రదానం




30-4-2022 శనివారం నాడు శ్రీ వేంకటేశ్వర విద్యాసంస్థల వ్యవస్థాపక డైరెక్టర్ స్వర్గీయ శ్రీ ఇప్పిలి శంకరరావు గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం శ్రీకాకుళంలో జరిగింది. అతను PhD, న్యూక్లియర్ కెమిస్ట్రీ, AU (1987); రిటైర్డ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, శ్రీకాకుళం; ఎచ్చెర్లలోని ఈ గ్రూపునకు చెందిన 11 కళాశాలల సహ వ్యవస్థాపకుడు. ఈ సందర్భంగా ఆయన 1వ వర్ధంతి సందర్భంగా బాలుర వసతి గృహానికి ఆయన పేరు పెట్టి పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఇది చాలా మంది బంధువులు, సిబ్బంది & విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు; వక్తలు అతని విజయాల గురించి కూడా వివరించారు. ఆయన కుమారుడు శ్రీ ఇప్పిలి కిషోర్ (దర్శకుడు) & డా. చౌదరి ప్రసాద్, అతని బావ బెంగుళూరు నుండి ఫంక్షన్‌కి హాజరయ్యేందుకు వచ్చారు.

## ఇళ్ల పట్టాలు పంపిణీ

శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ చేతుల మీదుగా రెండో వార్డు ప్రాంత ప్రజలకు దాదాపు 300 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. 'జగనన్న పేద వాళ్లకి ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయడం మరియు ఇల్లు స్థలాలు ఇల్లాలి పేరుమీద ఇవ్వడం ఇది మహిళల సాధికారతకు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి దోహద పడుతుందని' ముఖ్య అతిధి ప్రశాంతి పట్నాయక్ అన్నారు.



## మంత్రి కృష్ణారావు ద్వితీయ వర్ధంతి సేవా కార్యక్రమాలు

విశాఖజిల్లా నడుపూరు గ్రామ కరణంగా ఈ ప్రాంత నిర్వాసితులకు ఎంతో మందికి ఆర్ నంబర్లు తెప్పించి వారికి వైజాగ్ స్టీల్ ప్లాంట్లో పెర్మనెంట్ ఉద్యోగాలు వేయించి ఎన్నో కుటుంబాలకు దైవంగా నిలిచారు. మంచికి మారుపేరుగా నిలిచి, ఎంతోమందికి తాను ఉన్నానంటూ ఆదుకున్న ఆదర్శమూర్తి కీ. శే. మంత్రి కృష్ణారావు అని వారి కుమారులు ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి అయిన శ్రీ మంత్రి రాజశేఖర్ గారు అన్నారు. మంత్రి కృష్ణారావు ద్వితీయ వర్ధంతి వేడుకలను నడుపూరులోని ఆయన స్వగృహంలో శనివారం 30-4-2022 నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కృష్ణారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ నడుపూరు గ్రామాభివృద్ధికి మంత్రి కృష్ణారావు చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామన్నారు. అనంతరం స్ఫూర్తి అనాథశ్రమంలోని అనాథలకు భోజనాలు పెట్టించారు. దగ్గరుండి మరీ వడ్డించారు. అలాగే పిల్లలకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్స్ తదితర స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శంకరనారాయణ, నరసింహమూర్తి మూర్తి. స్ఫూర్తి ఇంచార్జ్ రాజేష్ గోపి, నగేష్, సుధాకర్, ఎండా కృష్ణ, బాషా, అప్పలరాజు మరియు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## టోపీ ల పంపిణి

భానుడి ఎండలను తట్టుకోనుటకై ప్రతి సంవత్సరం లాగే ఈసారి కుపా రిక్షః పుల్లెర్స్ కి టోపీ లను పంపిణీ చేసారు శ్రీ అరికతోట కనకరాజు గారు.

## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ వారి 12 వ ఈవెంట్ జయప్రదం

విజయనగరం జిల్లా గజపతినగరం వాస్తవ్యులు శ్రీ కొట్టక్కి గౌరీ శంకర్ తమ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులలో ఉందని ఆదుకోమని మన గ్రూప్ బంధువు శ్రీ టి. చిరంజీవి గారు ఇచ్చిన రిఫరెన్స్ తో శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ లో పెట్టగా బంధువులు స్పందించి ఎవరు తోచిన సహాయాన్ని అందించగా వచ్చిన మొత్తం 25,300/-. ఇందులో కొంత అమౌంట్ ను అనగా 4900/- తో టిఫిన్ కొట్టు నిమిత్తం, 21.05.2022 న మిక్సీ మరియు గ్రైండర్ ను గ్రూప్ బందువులు మరియు కొట్టక్కి గౌరీ శంకర్ మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కొని వాటి తాలుకా ఇన్వాయిస్ లను మరియు మిగిలిన అమౌంట్ 20, 400 /- ను ఇతర ఐటమ్స్ అవసరాల నిమిత్తం శ్రీ టి.చిరంజీవిగారికి అందజేసి గజపతినగరంలో కొనమని కోరడమయినది. అనంతరం శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ మొదటి వార్షికోత్సవ దినోత్సవం గ్రూప్ బందువుల తో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుంచి, శ్రీ బలివాడ రవి ( కార్యక్రమము జరుపుటకు ఆఫీస్ ని ఇచ్చిన దాత) తదితరులు తమ సమయాన్ని కేటాయించి పాల్గొన్నారు. ఇక్కడితో మన 12 వ సేవా కార్యక్రమం ముగించడమయినది. ఫండ్ ని ఇచ్చిన ప్రతి దాతకు ఆ భగవంతుడు ఆరోగ్య ఐశ్వర్యాలను కలిగించాలని మరొక్కసారి హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము- ఉమామహేశ్వర్ పక్కి &సంజుక్త





## నిత్యావసర సరుకుల పంపిణి

ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టా మహేష్‌కుమార్ ప్రథమ వర్ధంతిని నగరంలోని బెహర మనోవికాస్ కేంద్రంలో నిర్వహించారు. దివ్యాంగ పిల్లలకు నూనె, పప్పు, ఉప్పు, బియ్యం, పండ్లు, మిఠాయిలు వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజియోథెరిపిస్ట్, దక్షిణభారత హిందీ ప్రచార కమిటీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ ఇతర స్నేహితులు పాల్గొన్నారు.



## దీన జనోద్ధరణ పథకం కొరకు లక్ష విరాళం

దీన జనోద్ధరణ పథకం కొరకు లక్ష రూపాయలు విరాళంగా 67 వ పెళ్లి రోజు సందర్భంగా పట్నాల శ్యామలాంబ వైకుంఠ రావు దంపతులు జిల్లా అధ్యక్షుల వారు శ్రీ జి రమణ బాబు చేతుల మీదగా మందిర కన్వీనర్ కుప్పిలి భాస్కరరావు వారికి లక్ష రూపాయల బాండ్ అందజేయడం జరిగింది ఈ లక్ష రూపాయల బాండ్ ను వారి అబ్బాయి పట్నాల రామకృష్ణ రజని గారు స్వయంగా మందిరానికి వచ్చి అందజేయడం జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ సత్య సాయి భగవానుని దివ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ శ్రీ సత్యసాయి పెద్ద మందిరం శ్రీకాకుళం.



## తగరపువలస పెళ్లికానుక

ఆంధ్ర రాష్ట్ర శిష్టకరణం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న శ్రీ మామిడిపల్లి భువనేశ్వర్ రావు గారి కుటుంబం లో రెండో కుమార్తె చి.ల.సౌ మామిడిపల్లి రాధిక వివాహం నిమిత్తం రూ 25, 116/- విరాళాలుగా సేకరించి శిష్టకరణం పెళ్ళికానుక గా అందజేశారు. ఉదారంగా విరాళాలు ఇచ్చిన తగరపువలస శిష్టకరణం సంఘ సభ్యులు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ రూ. 5000/-, సర్వశ్రీ దుర్గా పట్నాయక్ రూ.5000/-, చంద్రశేఖర్ రూ 5000/-, వంతరాం విజయ్ రూ 5000/-, రదీప్ కుమార్ రూ.2000/-, గణపతి రావ రూ 2000/-, మానాపురం శివ సాయి రూ.1000/- అందచేశారు.



# ఆలంబన క్షేత్రం

## శ్రీ అశోక్ పాత్రోకు మీ తక్షణ మద్దతు అవసరం

నా పేరు పై కిరణ్ కుమార్ పాత్రో, మరియు తీవ్రమైన కాలేయ వైఫల్యంతో బాధపడుతున్న అశోక్ కుమార్ పట్నాయక్, భువనేశ్వర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & SUM హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నా సోదరి భర్త (బావ) కోసం నేను నిధులు సేకరిస్తున్నాను. .

2.5 సంవత్సరాల నిరుద్యోగ పోరాటం తర్వాత, అశోక్ పట్నాయక్ మరియు అతని కుటుంబం 2 చిన్న కుమార్తెలు (23 మరియు 15 సంవత్సరాల వయస్సు) మరియు శ్రద్ధగల భార్య మే 2021లో తన కొత్త ఉద్యోగాన్ని ప్రారంభించారు. ఈ దీర్ఘకాలంగా పొందుతున్న ఆనందం చాలా తక్కువ అని వారికి తెలియదు. -జూన్ 2021 నెలలో నివసించారు, అశోక్ శరీరం కొద్దిగా వాపు కనిపించడం ప్రారంభించిందని మేము గమనించాము, అది కొద్ది రోజుల్లో అతని కాళ్ళకు బాగా పెరిగింది. మేము ఆందోళన ప్రారంభించాము మరియు అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాము. మరికొన్ని పరీక్షలు మరియు రక్త కషాయం యొక్క రౌండ్ల తర్వాత, అతని హిమోగ్లోబిన్ స్థాయి చివరకు సురక్షిత స్థాయికి తీసుకురాబడింది మరియు అతను కొన్ని ఔషధ మార్గదర్శకాలతో పాటు డిశ్చార్జ్ చేయడానికి సరిపోతాడని భావించారు.

ఇది కేవలం కొన్ని నెలల సమయం మాత్రమే ఉంది మరియు ఒక రోజు అకస్మాత్తుగా పరిస్థితి బాగానే ఉందని కుటుంబం నమ్మడం ప్రారంభించింది, చాలా జ్వరం మరియు శరీర భాగాలు బాగా వాపుతో అశోక్ ఆరోగ్య పరిస్థితి చాలా దిగజారింది. మేము అతనిని ఆసుపత్రికి తరలించాము మరియు ప్రాథమిక తనిఖీ తర్వాత, తీవ్రమైన కామెర్లు గుర్తించబడ్డాయి.

పిల్లలు తమ తండ్రి పరిస్థితి క్రమంగా క్షీణించడం ప్రారంభించడాన్ని నిస్సహాయంగా చూసారు, అతని కళ్ళు తెల్లగా పసుపు రంగులోకి మారాయి మరియు అతని శరీరం తరచుగా జ్వరం రావడంతో రోజురోజుకు పాలిపోయింది. 2 చిన్న కుమార్తెల బాధ్యత వెనుక, అశోక్ మరియు అతని భార్య చాలా కలత చెందారు మరియు లక్షణాల గురించి గందరగోళానికి గురయ్యారు.

కామెర్లు అతని కాలేయంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని (90% కంటే ఎక్కువ నష్టం) మరియు చికిత్స రెండు నెలల పాటు కొనసాగుతుందని అతని వైద్యుడు చెప్పడంతో కుటుంబానికి నరకం విరిగింది, కాలేయ మార్పిడి తర్వాత అనేక రౌండ్ల అల్బుమిన్ ఇన్ఫ్యూషన్ ఉంటుంది. శస్త్రచికిత్స. వైద్య ఖర్చు రూ. 50 లక్షల వరకు పెరుగుతుందని అంచనా (శస్త్రచికిత్స - 30 లక్షలు +కాలేయ దాత - 20 లక్షలు)

కుటుంబం మొత్తం తమ పొదుపులో నిమగ్నమై ఉండగా, అశోక్ మరియు అతని కుటుంబానికి ఈ పరిస్థితిని తట్టుకుని నిలబడటమే కాకుండా జీవితం నుండి నేర్చుకునే అవకాశం మీకు మాత్రమే ఉంది - 'మీరు వదులుకోనప్పుడు ప్రతి పోరాటం అందంగా ఉంటుంది.

అతని కోలుకోవడానికి సహకరించడానికి ఎంచుకున్న ప్రతి రకమైన దాతకు మేము కృతజ్ఞులం. అశోక్ ప్రాణాలను రక్షించే చికిత్స కోసం మీరు ఎంత మొత్తాన్ని చెల్లించగలరో దయచేసి మీ హృదయంలో కనుగొనండి.

ఎలాంటి మెరుగుదల కనిపించకపోవడంతో వైద్యులు వెంటనే కాలేయ మార్పిడి చేయాలని సూచించారు. కుటుంబానికి మీ సహాయం కావాలి. దయచేసి వారి జీవితంలోని అధ్వాన్నమైన దశలో కుటుంబానికి సహాయం చేయండి.



దయచేసి Facebook, Whatsapp మరియు Twitter.e వంటి సామాజిక మాధ్యమాలలో మీ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో మా కథనాన్ని పంచుకోండి. 'పరిస్థితి ఏమైనప్పటికీ, పవిత్రమైన పరిష్కారం ఉంది'

బ్యాంక్ బదిలీ ద్వారా విరాళం ఇవ్వండి

నిధుల సమీకరణకు సంబంధించిన బ్యాంక్ ఖాతాకు నేరుగా బదిలీ చేయండి. INR బదిలీలు మాత్రమే అనుమతించబడతాయి.

- ఖాతా నంబర్: 700701717374274

- ఖాతా పేరు: అశోక్ కుమార్ పట్నాయక్

- IFSC కోడ్: YESB0CMSNOC

(B తర్వాత అంకె సున్నా మరియు N తర్వాత ఉన్న అక్షరం O ఆరెంజ్)

UPI లావాదేవీ కోసం: supportashok715@yesbankltd

## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :

Ge.kravi@gmail.com

లేదా 9652233372.

దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS

Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

## సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

# స్వా చే అక్కుమహంతి రాజా జన్మదిన వేడుకలు



మచిలీపట్నం వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ బీసీ శిష్ట కరణ రాష్ట్ర కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ అగ్రనేత, కాయస్థ మహాసభ ఉమ్మడి రాష్ట్రాల ఉపాధ్యక్షులు పలు సేవా సంస్థల సభ్యులు, నిగర్వి, నిత్య కృషీవలుడు, స్నేహ శీలి, శ్రీ అక్కుమహంతి రాజా గారి కి జన్మదిన వేడుకలను హైదరాబాద్ లోని జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారి స్వగృహంలో, తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగినవి. అక్కుమహంతి రాజా గారిని దుశ్శాలువాతో సత్కరించి బర్త్ డే కేక్ కట్ చేయటం జరిగింది. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణ సంఘం నేత వీణం శ్రీనివాస్ ను కూడా సత్కరించటం జరిగింది. ఈ వేడుకలలో శిష్ట కరణ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి ఉరిటి పార్వతీశ్వర రావు ా, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు, కార్యదర్శి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శిష్ట కరణాల కు గ్లోబల్ ఎన్విరాన్మెంట్ క్లైమేట్ అవార్డ్ 2022






ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భం గా వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ క్లైమేట్ అవార్డ్ 2022 కు గాను సాహిత్య రంగంలో కృషి చేసినందుకు ప్రముఖ కవి రచయిత విశ్లేషకులు ఎస్ వి ఫౌండేషన్ చైర్మన్ గా తెలుగువెలుగు సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి నారాయణరావు మరియు శ్ఎ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పక్కి రవిశేఖర్ సత్యనారారాయణ మూర్తి ఎంపికైనట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. వల్లూరి శ్రీనివాస్ ఆహ్వానం పంపారు. తేదీ: 04.06.2022 న రవీంద్ర భారతి హైద్రాబాద్ లో జరుగు కార్యక్రమంలో మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్, సబితా ఇంద్రారెడ్డి మరియు ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకోనున్నారు.

# శ్రీ కృష్ణయ్య కు “స్వా” వారి అభినందన




జాతీయ ఒబిసి కన్వీనర్ శ్రీ డి.వి.కృష్ణారావు నేతృత్వంలోని స్వచ్ఛంద బృందం జాతీయ ఒబిసి అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యను కలిసి రాజ్యసభకు నామినేట్ చేసినందుకు ఆయనను అభినందించి, ఆయన ఉనికి నుండి పార్లమెంటు ఎగువ సభలో బిసి సామాజిక వర్గం యొక్క స్వరం మరింత ప్రభావవంతంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసింది.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శ్రీ రామ నవమి, సర్వమంగళ దుర్గమ్మ ల సంబరాలు లో శిష్టకరణాలు

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో మరియు శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా కోటబొమ్మాళి, జలుమూరు, ఖుద్దాం, బాలసీమ, నందిగాం, ప్రాంతాల్లో ప్రతీ సంవత్సరం శ్రీరామ నవమి రోజుమన శిష్ట కరణాలుకు ఇలవేల్పు లు అయిన సర్వమంగళ అమ్మవారు మరియు దుర్గాదేవి లకు సంబరాలు నిర్వహించడం ఆనవాయితి.

అమ్మవారికి మార్చు చేప, పావురం, నల్ల మేకపోతు, నలుపు, ఎరుపు చీరలను మొక్కుబడి చేసి, మునగాకు కూర, చలిమిడి, జునుగు బూరెలు నైవేద్యం చేసి సంబరం చేస్తారు.

ఈ కార్యక్రమంలో ఇద్దరు అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తారు. నల్ల మేకపోతు, నల్ల చీర, సర్వమంగళ అమ్మకు, తెల్ల మేకపోతు, ఎర్రచీర దుర్గమ్మకు నైవేద్యం చేస్తారు. ఈ సంబరాలు చూడడానికి కొంత భయంగా ఉన్నప్పటికి డప్పు వాయిద్యాలు, సన్నాయి మేళాలు, శంఖు నాదాలుతో, గుగ్గిలం ధూపాలుతో భక్తి పారవశ్యం పొంగిపొర్లుతుంది. బంధుమిత్రులు రాకతో, చలువపందిర్లుతో వేడుక కోలాహలం గా జరుగుతుంది. కొందరికి ప్రతీ సంవత్సరం చేస్తే, కొందరు 3, 5 సంవత్సరాల కు చేస్తారు.

శిష్టకరణ కులస్తులు ప్రాచీన వైభవానికి గుర్తులుగా, రాజుల కాలం నుండి మనకు ప్రసాదించబడిన ఖడ్గాలు, దేవతలు ఈ ఉత్సవాలు లో పూజింప బడుతున్నాయి. కొలిచిన వారికి కొంగు బంగారంగా, నమ్మిన వారికి నట్టింట వేల్పులు గా ఉన్న సర్వమంగళ, దుర్గమ్మలకు పూజలు చేసి తరించే రోజు సమీపించడంతో శిష్టకరణాల ఇల్లు పండుగ వాతావరణం సంతరించుకున్నాయి. -రాజేష్ బెహ్రా

## మర్యాదపూర్వక కలయిక

విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ఆర్.కె రోజా గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూష శశిధర్ పట్నాయక్



## విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కార్యవర్గ సమావేశం

తేది 08.05.2022 104ఏరియా లిల్లిపుట్స్ స్కూల్లో జరిగింది.... ఈ కార్యక్రమంలో సభ్యులు తమ యొక్క అభిప్రాయాలు తెలియజేశారు కార్యవర్గం తీసుకున్న నిర్ణయం... ప్రతి సభ్యుడు వ్యక్తిగతంగా... నెలలో ఏదో ఒక సహాయ కార్యక్రమం మన వాళ్ళకి ఎవరికో ఒకరికి అందేటట్లు... బాధ్యతతో అదే సభ్యుడు ప్రతి నెల మొదటి వారంలో కార్యవర్గం సమక్షంలో ఆ సభ్యుడు చేసే సహాయ కార్యక్రమం నివేదించడం.... అలా ప్రతి సభ్యుడు ఆ నెల చేసే సహాయ కార్యక్రమం కార్యవర్గ సమక్షంలో మొత్తం నివేదిక తయారు చేయడం....

తదుపరి AISKA MB (వివాహ పరిచయ వేదిక) విజయనగరం జిల్లాలో నిర్వహించుటకు తగు సూచనలు అభిప్రాయాలు తెలియజేశారు.

మాతృ దినోత్సవ సందర్భంగా....

సాంకేతిక విప్లవాత్మక వివాహ పరిచయాలు.... వాట్సాప్ గ్రూపు లో నిర్వహించి... ఎంతో మంది వధూవరులకు పరోక్షంగా తన సహాయ సహకారాలు అందించిన కీ శే రఘుపాత్రుని మల్లిబాబు గారి సతీమణి.... ఒక తల్లిగా.... ఒక చెల్లిగా... మల్లి బాబు గారికి చేదోడువాదోడుగా ఉండి.... తన సహధర్మచారిణి శ్రీమతి రఘుపాత్రుని



ఇందిరా మల్లి బాబు గారికి మాతృ దినోత్సవ సందర్భంగా.... ఒక మంచి అమ్మ గా గౌరవ సత్కారం అందించింది కార్యవర్గం.... ఇలా ప్రతి ఏడాది మాతృ దినోత్సవం సందర్భంగా, అమ్మకిసత్కారం చేయాలని కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది....

ఈ కార్యక్రమంలో శ్రీమతి కూరాడ పావని, సర్వ శ్రీ బలివాడ హరిబాబు, బాసూరి శ్రీనివాసరావు, వీటిబి పట్నాయక్, బలివాడ శ్రీరామూర్తి, కోడూరి రామకృష్ణారావు, శేఖర్మంత్రి సుజాత, ఎం శర్వాణి. తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శి విశాఖశిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం

## విద్యార్థి దశ లోనే క్రమశిక్షణ అవసరం

హీరామండలం శాఖాగ్రంధాలయంలో జరిగిన ఉచిత సమ్మర్ కేంపులో విద్యార్థులకు క్రమశిక్షణ, సత్ప్రవర్తన ల గురించి ముఖ్య అతిథి గ పాల్గొన్న మన శిష్టకరణం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీ నందిగాం శ్రీనివాసరావు పట్నాయక్ తెలిపారు.



## ఆమదాలవలస శిష్టకరణ సంఘ సమావేశం

ఆమదాలవలస శిష్టకరణ సంఘము మొదటి కార్యవర్గ సమావేశం శ్రీ సత్యసాయి సేవా సమితి, మెట్టెక్కివలస లో జరిగినది. వివిధ అంశాల పై చర్చించి తీర్మానించబడింది. ఈ కార్యక్రమం అధ్యక్షులు శ్రీ బి. వి. ఎస్. ఎన్ మూర్తి, మరియు ప్రధానకార్యదర్శి బి. మహేష్, ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ కె. శ్యామల రావు, కె. శ్రీధర్, ప్రచార కార్యదర్శి బి. దామోదర్, రాష్ట్ర డైరెక్టర్ కె. వి. రమణమూర్తి తదితరులు హాజరు అయ్యారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## బెహరా హాస్పిటల్స్ ప్రారంభోత్సవం

మన శిష్టకరణప్రముఖులు, జివియమ్సి కార్పొరేటర్, బెహరా విద్యాసంస్థల అధినేత శ్రీ బెహరా భాస్కరరావు చే విశాఖపట్నం గోపాలపట్నంలో నూతనంగా నిర్మించబడిన 150 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బెహరా హాస్పిటల్ 8-5-2022 నాడు ఉదయం ముఖ్యఅతిథి శ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ గారిచే ప్రారంభించబడినది. ఇతర ముఖ్యఅతిథులు మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు, మాజీ మంత్రివర్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి, విశాఖ జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు శ్రీ వల్లా శ్రీనివాస్ తదితరులు హాజరయినారు. పెద్దసంఖ్యలో స్థానికులతో పాటు వివిధ శిష్టకరణాల సంఘాలకు చెందిన సభ్యులు, కార్యవర్గ సభ్యులు హాజరయి శుభాభినందనలు తెలిపారు.




వీరి బెహరా హాస్పిటల్ దినదినప్రవర్ధమానమై గొప్ప హాస్పిటల్ గా పేర్గాంచాలని "లేఖ" ఆశిస్తున్నది.

## సి. ఎం. ను కలిసిన శ్రీ అల్లెన

జి యస్ టి ఆఫీసర్, ఏపీ స్టేట్ జి యస్ టి ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, మన శిష్టకరణం ఉన్నత ప్రభుత్వాధికారి, విశాఖపట్నం వాస్తవ్యులు అయిన శ్రీ అల్లెన రమేష్ కుమార్ గారు మరియు వారి కార్యవర్గం తో కలసి ఎంప్లాయీస్ సమస్యలపై స్వయంగా గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి రిప్రజంటేషన్ సమర్పించారు. ఎంప్లాయీస్ సమస్యలపై ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించినందుకు అందరూ సంతోషం వ్యక్తపరిచారు. తదుపరి, గౌరవ ముఖ్యమంత్రి కి దుశ్శాలువతో సత్కారం చేసి అభినందనలు తెలియజేసారు. జి యస్ టి సంఘం నాయకులుగా సభ్యుల శ్రేయస్సే ధ్యేయంగా బాధ్యతతో నిబద్ధతతో పనిచేస్తూ మన శిష్టకరణాలకు గర్వకారణంగా నిలుస్తున్న శ్రీ రమేష్ కుమార్ కి అభినందనలు తెలియజేద్దాం.



## విజయనగరం జిల్లా సంఘ అభినందనలు

6-5-22 నాడు శాసనసభడిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన శ్రీ *కోలగట్ల వీరభద్రస్వామి ని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ బొత్స సత్యనారాయణ విజయనగరంజిల్లా శిష్టకరణ సంఘం సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షులు సర్వశ్రీ ఆనంద్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి ఎం. పీ గౌరీశ్వరరావు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే అయిన శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి కి డిప్యూటీ స్పీకర్ గా ఎంపిక చేసినందుకు గాను, ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జిల్లా శిష్ట కరణసంఘం తరపునుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, విజయనగరం పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు సర్వశ్రీ సిహెచ్ త్రినాథ్ ప్రసాద్, త్యాడ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎ. టి. వర ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ- దూళికేశ్వర రావు, చీపురుపల్లి నాయకులు ప్రభాత్ కుమార్, గరివిడి సంఘం నుంచి వెంకటేష్, గజపతినగరం నుంచి రేగ సురేష్ గ, కె సంజీవ్ రావు, ఎంపీ తిరుపతి రావు, బలివాడడ రమణ రావు, గోవింద్ సుధాకర్, శివాజీ వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## గాజువాక అసోసియేషన్ వారి అభినందనలు

విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు గారు జన్మదిన శుభసందర్భంగా చిరుమందహాసంతో పిలిచినవెంటనే పలికే మంచి మనసున్న మారాజుగా స్నేహశీలి నిగర్వి నిరాడంబరులు ఉన్నతచదువులు చదివి గాజువాక లో తెలుగుదేశం పార్టీని క్రమశిక్షణ తో నడిపిస్తూ పేదలపాలిటి పెన్నిధిగా ఉద్భవిస్తూ నేనున్నానని ముందుకు నడిపిస్తున్న మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపిన గాజువాక శిష్టకరణ సంఘ సభ్యులు సర్వశ్రీ అధ్యక్షులు యెన్.వేంకటశ్వరావు ప్రధానకార్యదర్శి కరకవలస గౌరీప్రసాదరావుఅసోసియేట్ ప్రెసిడెంట్ బలివాడ సత్యారావు ఆర్గనైజింగ్ సెక్రటరీ బూసంగి తిరుపతిరావు 71వ వార్డు బి సి యూత్ ప్రెసిడెంట్ ప్రతాపరావు శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియచేసారు



## శ్రీ ఆర్. కృష్ణయ్య కు అభినందనలు

బీసీ ల ఆరాధ్యదైవం, టైగర్ శ్రీ ఆర్. కృష్ణయ్య గారు వైస్సార్సీపీ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక అవుతున్న సందర్భంగా హైదరాబాద్ బీసీ భవన్ లో ఆర్. కృష్ణయ్య గారిని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన విశాఖ జిల్లా బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు, శ్రీ డబ్బీరు కుమారస్వామి ఘనంగా సత్కరించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ సీఎం జగన్ బీసీ లకు ఎంతో ఉన్నత స్థానాన్ని కల్పిస్తున్నారని కొనియాడారు. జనాభాలో అత్యధిక ప్రజలు బీసీ వర్గంలో ఉన్నారన్నారు. బీసీ వర్గ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కారం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డబ్బీరు కుమారస్వామి కోరారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ డబ్బీరు కుమారస్వామి బీసీ వర్గ సమస్యలపై స్పందించే తీరును, బీసీ ప్రజల అభివృద్ధి కు చేస్తోన్న కృషిని మెచ్చుకున్నారు.





# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## చంద్రనగర్ శిష్టకరణ సేవా సంఘం ఏర్పాటు

విశాఖపట్నం నగరంలో ఎన్నో దశాబ్దాలనుంచి నివాసముంటున్న శిష్టకరణాల జనాభా చాలా అధికంగా ఉంటుందన్నది జగమెరిగిన సత్యం..అదే మనకిస్తుంది జయం. అలాంటి విస్తృతనగరంలో మన శిష్టకరణాలకి ఉన్న సంఘాలు జనాభాతో చూస్తే చాలా తక్కువ ఉన్నాయి. ఎన్ని సంఘాలుంటే అన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ శిష్టకరణాల శ్రేయస్సుకు తోడ్పడతాయి. ఆ దిశగానే 89వవార్డు గోపాలపట్నంలో మరొక చక్కని సంఘం చంద్రనగర్ శిష్టకరణసంఘం కొత్తగా ఏర్పడినది. ఔత్సాహిక నాయకత్వబృందంతో గౌరవ జివియమ్ సి కార్పొరేటర్ శ్రీ బెహరా భాస్కరరావు ఆశీస్సులతో ఏర్పడిన ఈ సంఘానికి, సంఘ కార్యవర్గసభ్యులకూ అభినందనలు.

ఈ సంఘంవారు 2022 కేలండర్ ను ప్రచురించి ఒకకార్యక్రమంలో శ్రీ బెహరా భాస్కరరావుగారిచేతుల మీదుగా ఆవిష్కరించారు.

చంద్రనగర్ శిష్టకరణ సేవా సంఘం

(Regd.No:7/2022., 89 వార్డు GVMC)

గోపాలపట్నం విశాఖపట్నం-530027

కర్యవర్గ సభ్యులు:

1) శ్రీ బర్లి రామానందం అధ్యక్షులు.

2) శ్రీ మంత్రి వెంకటరావు, ఉపాధ్యక్షులు.

3)'శ్రీ పక్కి శేఖర్, కార్యదర్శి

4) శ్రీ గొడబ ప్రశాంత్, సహాయ కార్యదర్శి

5) శ్రీ కుప్పిలి నరసింహమూర్తి, కోశాధికారి

6) శ్రీ కుప్పిలి శ్రీను, సహాయ కోశాధికారి,

ఈ సీ మెంబర్స్:

1) శ్రీ డొంకాడ చంటి (కొత్తపాలెం)

2) శ్రీ శేఖరమంత్రి రవి ( యల్లపువానిపాలెం)

3) శ్రీ కుప్పిలి కుమార్ (చంద్రనగర్)

4) శ్రీఅమరాం విశ్వేశ్వరరావు ( ఖారవేలనగర్)

వీరికి అభినందనలు.






## ఆలయధర్మకర్త చే మాహో త్సవాలు

విశాఖపట్నం వాస్తవ్యులు, మన శిష్టకరణ దైవభక్తిపరాయణులు శ్రీ డా.పక్కి అరుణ్ సాయికుమార్ గారు ఆలయ ధర్మకర్త గా ఉంటూ తన సొంత ఖర్చులతో అమ్మవారి ఆలయ మహోత్సవాలను 22-5-2022, 23-5-2022 మరియు 24-5-2022 తేదీలలో బ్రహ్మాండంగా నిర్వహించడానికి పూనుకున్నారు.

విశాఖపట్నం, మర్రిపాలెం హైవే, ఆర్ & బి జంక్షన్ లో స్పెన్సర్ సూపర్ మార్కెట్ దగ్గర గల శ్రీ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి ఆలయమహోత్సవాలకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందగలరు.

ఆలయధర్మకర్త శ్రీ డా. పక్కి అరుణ్ సాయికుమార్ అభినందనలు.




## బి.సి. నాయకుల ఆత్మీయ సమ్మేళనం

శ్రీకాకుళం పట్టణంలో బ్లూ-ఎర్త్ హోటల్లో వివిధ సామాజికవర్గాలకు చెందిన బిసి నాయకుల సమావేశం జరిగినది. ఈ ఆత్మీయ సమావేశంలో గౌరవ యమ్ యల్ సి శ్రీ జంగారెడ్డిగారు, గౌరవ ఏ పి బిసి కమిషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్ గారు, కళింగకోమటి నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని బిసిల సమస్యలగురించి, అభివృద్ధి గురించి కూలంకషంగా చర్చించారు. వీరు చేపట్టబోయే కార్యక్రమాలు సఫలమవాలని కోరుకుంటున్నాము.



## కుర్మన్నపాలెం సంఘ సమావేశం

శిష్టకరణాల సంఘాలను బలోపేతం చేసేందుకు ఆయా సంఘాలు మరింత కృషి చేయాలని శిష్టకరణాల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మంత్రి నరసింహామూర్తి పేర్కొన్నారు. కుర్మన్నపాలెం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా మొత్తం ప్రస్తుతం మూడు జిల్లాలుగా విభజన జరిగిందని, ఈ క్రమంలో అసోసియేషన్‌లను విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా సంఘంలో పేదలకు సంఘం తరఫున అన్ని విధాల చేయూత నివ్వాలన్నారు. కుర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్‌వీఎన్.గోపాల్ మాట్లాడుతూ సంఘాలు ముఖ్యంగా విద్య, వైద్యం, సేవ కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీ.జనార్దన్‌రావు, శేఖరమంత్రి శ్రీనివాసరావు, బీవీఎం.కృష్ణ, నీహెచ్. రామకృష్ణ, ఎస్.శ్రీనివాసరావు, కె.సురేష్, ఎం.జగన్మోహన్ రావు, కె.శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఎంపీ.సాయికిషోర్, నాగేశ్వరరావు, బాబు, పట్నాయక్ పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శ్రీ లాల్ నిర్వహించిన కార్టూన్ శిక్షణాశిబిరం

విశాఖపట్నం బాల వికాస ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 16-5-2022 నుండి గత మూడు రోజులుగా జరుగుతున్న కార్టూన్ శిక్షణ శిబిరం జయప్రదంగా ముగిసినది. విశాఖపట్నం ఏ యస్ రాజా మహిళాజూనియర్ కళాశాల ప్రాంగణంలో 16-5 -2022 నుంచి జరుగుతున్న ఉచిత సమ్మర్ కేంపు లో భాగంగా తొలి మూడురోజులు యస్ సి సి యఫ్ (నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూనిస్ట్స్ ఫోరమ్), విశాఖపట్నం వారు పాల్గొని ఈ కేంపుకి హాజరయిన విద్యార్థినీ విద్యార్థులకు కార్టూన్లు ఎలాగీయాలో శ్రీ లాల్ (సదాశివుని లక్ష్మణరావు) శిక్షణనిచ్చారు. బ్లాక్ బోర్డు పై బొమ్మలెలా గీయాలో తెలిపారు. పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరిరోజు 18-5-2022 నాడు యన్ సి సి యఫ్ తరఫున విద్యార్థులందరికీ శ్రీ గుత్తులశ్రీనివాసరావుగారు వేసిన ఒక చక్కని కార్టూను ని ఇచ్చి దాని నమూనా గీయమని నలభైనిమిషాల సమయం ఇచ్చి పోటీపెట్టారు. వివిధతరగతులకు చెందిన 24 మంది ఉత్సాహంగా పాల్గొని బొమ్మను గీశారు.



## అన్నదాన కార్యక్రమం

మన లయన్ మెంబరు మరియు మానవతా సేవాసంస్థ సభ్యులు కలం స్నేహితులు కళావేదిక అడ్మిన్ అయిన శ్రీ బలివాడ సత్యారావు ఈ నెల 31తేది జన్మదినం సందర్భంగా దుర్గా నగర్ అమ్మవారి సన్నిధి లో 250మందికి అన్నదాన కార్యక్రమం అనగా శుక్రవారం 27మే తేదిన ఈకార్యక్రమం దిగ్విజయంగా జరిగింది కమిటీ వారు ప్రతి శుక్రవారం జరిపించే అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్న మన శ్రీ బలివాడ సత్యారావు కి అభినందనలు తెలియజేస్తూ అవకాశం ఉన్నంతవరకు అన్ని సేవాకార్యక్రమాలలో నేనున్నానని పాల్గొంటున్న వీరికి మరోసారి అభినందిద్దాం.



## పాలకొల్లు కళా పరిషత్ నాటక పోటీలు




ప్రముఖ రంగస్థల కళాకారుడు శ్రీ మానాపురం సత్యనారాయణ స్థాపించిన పాలకొల్లు కళా పరిషత్ 13వ జాతీయ స్థాయి నాటిక ల పోటీలు మే 15, 16, 17 తేదీలలో అత్యంత వైభవంగా జరిగాయి. నాటిక పోటీల ప్రారంబోత్సవానికి ముఖ్య అతిథిగా పాలకొల్లు కి చెందిన ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు పాల్గొన్నారు. పరిషత్ నిర్వాహకులు మానాపురం సత్యనారాయణ ను అభినందించారు

## అవిలాల గంగమ్మ జాతర

అవిలాల గంగమ్మ జాతర సందర్భంగా ఆ గంగమ్మ తల్లి గ్రామానికి విచ్చేయు సమయాన అవిలాల వంశస్తులైన అవిలాల శ్రీధర్ ఆ అమ్మవారి సేవలో పాల్గొన్నారు.





## శిష్టకరణ నాయకుల సమక్షంలో శ్రీ వైకుంఠరావు గారి అమ్మాయి పెళ్ళి

శిష్టకరణ సేవే పరమావధిగా భావించిన వ్యక్తి, ఎన్నో శిష్టకరణసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి మన శ్రీ వాడాడ వైకుంఠరావు వారి అమ్మాయి పెళ్ళి శిష్టకరణ నాయకులు, కుటుంబాలు, బంధువులు అందరూ నిలబడి తగిన సాయమందించి ఘనంగా జరిపించడం ఎంతో ఆనందకరం.

తే 04-05-2022 ది శ్రీకాకుళం పట్టణం శ్రీ సత్యసాయి సేవకులు శ్రీ వాడాడ వైకుంఠరావు గారు ప్రథమ పుత్రిక చి. ల. సౌ బిందు మాధవి ని శ్రీకాకుళం పట్టణం శ్రీ బలివాడ శ్రీనివాస్ రావు ఏకైక పుత్రుడు చి. బలివాడ సంతోష్ కుమార్ తో స్థానిక వంశధార కాలనీ శ్రీ శ్రీ శ్రీ గణపతి దేవాలయం లో పెద్దలు బంధువులు మధ్య వేద మంత్రాల సాక్షిగా వివాహం ఉదయం 10 గంటలకు జరిగింది. 'లేఖ' తరుపున నూతన వధూవరులకు శుభాశీస్సులు. శుభాకాంక్షలు ఆశీస్సులు,



సహాయం అందించిన మన శిష్టకరణ ప్రముఖులలో శ్రీ కుప్పిలి కృష్ణ మూర్తి, శ్రీ డా. ఆరికతోటకనకరాజు, శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ బృందసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, ఇతరశిష్టకరణ సంఘనాయకులు తదితరులు ఉన్నారు. వీరందరి సేవాభావానికి 'లేఖ' హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నది.

## పిల్లలకు ఉచిత ఆధార్ క్యాంపు

లయన్స్ క్లబ్ ఆఫ్ గాజువాక. విశాఖపట్నం వారి అధ్వర్యంలో తేదీ 30 -05-2022 సోమవారం ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 1గం వరకు ఉచిత ఆధార్ క్యాంపు నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో 5సం|| లోపు పిల్లలకు ఉచితంగా ఆధార్ చేయబడినది. పిల్లల బర్త్ సర్టిఫికెట్ మరియు తల్లితండ్రుల ఆధార్ తీసుకురావాల్సింది కోరడమైనది. ఈ కార్యక్రమము లో శ్రీ బలివాడ సత్యారావు పాల్గొన్నారు.



## సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



# శిష్ట విద్వాన్ విచార్ వేదిక - ఉపాధ్యాయుల సౌభ్రాతృత్వ శ్రేష్ఠత దిశగా

శిష్టకరణం CGSKA యొక్క వాటాదారులచే పరిశోధన ఆధారిత నిపుణులుగా సోదరభావాన్ని నేర్చుకునే రూపకల్పనకు ఒక ప్రశంసనీయమైన చర్య.

మెంటర్ రమేష్ పట్నాయక్ సర్ బ్రెయిన్ బేస్డ్ లెర్నింగ్, డిజైన్ థింకింగ్ ఎమోషనల్ ఈక్విలిబ్రియం లెర్నింగ్ ఎజిలిటీ వంటి కొన్ని ఆసక్తికరమైన అంశాలను డీల్ చేశారు. ఇటువంటి స్ఫూర్తిదాయకమైన అంశాలు వారి వృత్తిపరమైన రంగంలో ఆవిష్కరణలతో సోదరభావాన్ని బోధించే గౌరవాన్ని ప్రేరేపించాయి.

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బోధనా అధ్యాపకుల బృందంతో వారసత్వాన్ని కొనసాగించడానికి రమేష్ సర్ చాలా మంది సభ్యుల ఉత్సాహభరితమైన పాల్గొనడంతో సెషన్‌లు నిండిపోయాయి. వేసవి క్రాష్ కోర్సులుగా మళ్లీ నిర్వహించాలనే ఆశతో ఇది నిలిపివేయబడింది.

అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి డిజైన్ థింకింగ్ వినూత్న పద్ధతి మరియు అభ్యాసకులకు సృజనాత్మక విశ్వాసాన్ని పెంపొందించడంపై దృష్టి సారించే విధానం. బంతి మూడు పాయింటర్ల చుట్టూ తిరుగుతుంది: నేర్చుకోవడం, సహకారం మరియు సమస్య పరిష్కారం. టీచింగ్ మరియు లెర్నింగ్ ప్రాసెస్‌లోని భాగాలు డిజైన్ సవాళ్లపై దృష్టి సారిస్తాయి, ఇవి సానుభూతిని పెంపొందించడం మరియు ఆలోచనలను ప్రోత్సహించడం, మెటా-కాగ్నిటివ్ అవగాహనను అభివృద్ధి చేయడం మరియు చురుకైన సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించడం వంటి చర్యల పట్ల పక్షపాతాన్ని పెంపొందించడంపై దృష్టి పెడతాయి.

డిజైన్ థింకింగ్ యొక్క దశలు అర్థం చేసుకోవడం. ఈ దశలో, విషయం నేర్చుకోవడంలో నిమగ్నమై ఉంటుంది, నిపుణులతో సంభాషిస్తుంది మరియు పరిశోధన నిర్వహిస్తుంది. వారు నేపథ్య జ్ఞానం, అనుభవాలు మరియు మరింత అభివృద్ధి చెందుతారు. అవగాహన స్ప్రింగ్‌బోర్డ్‌గా ఉపయోగించబడుతుంది.

తదుపరి దశ పరిశీలన. డిజైన్ థింకింగ్ ప్రక్రియ యొక్క ఈ దశలో విషయం ఆసక్తిగల వ్యక్తుల వీక్షకుడిగా మారుతుంది. పాయింట్ ఆఫ్ వ్యూ ఫేజ్ మరియు క్రిటికల్ కాంపోనెంట్ యొక్క ఐడియేటింగ్ ఫేజ్. ఇదంతా సృజనాత్మకత మరియు వినోదం .

ఆ తర్వాత ప్రోటోటైపింగ్ మరియు డిజైన్ ప్రాసెస్‌లో వేగవంతమైన భాగం చివరి దశ పరీక్ష, ఇక్కడ విద్యార్థులకు అభిప్రాయాన్ని అందజేస్తారు, అప్పుడు వారు తమ వినియోగదారులకు ఏది పని చేస్తుందో మరియు ఏది పని చేయదో తెలుసుకుంటారు. ముగింపు లైన్ డిజైన్ థింకింగ్ అన్ని రకాల అభ్యాసకులను ప్రోత్సహిస్తుంది.



## సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

### శిష్ట ఐడల్

శిష్ట ఐడల్ (SISTA IDOL) అనే పాటల పోటీకి సంబంధించి క్రింది వాట్సాప్ పోస్ట్ ప్రచారం చేయబడింది, "**అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్** "ద్వారా,

అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ నిర్వహించనున్న పాటల పోటీకై ఫార్మ్లో అడిగిన వివరాలను త్వరగా పంపించండి. మీ" గాన "ప్రతిభను నిరూపించుకునేందుకు సువర్ణావకాశం. అభ్యుదయ గాయకులకు ఒక చక్కని వేదిక. వినిగించుకోండి. ఇప్పటికే చాల దరఖాస్తులు వచ్చేయి. వస్తున్నాయి కూడా. వివరాలు పంపించని వారు 31.5.2022 వ తేదీలోగా పంపించండి. విజేతలకు బహుమతులు, ప్రశంశా పత్రాలుంటాయి. ఆలసిస్తే ఆశాభంగం.

-హరిమోహన్ పాత్రో,
ప్రధాన కార్యదర్శి

(తేదీ మీరిన కారణముగా ,ఇంకా ఎవరైనా పాల్గొనదలిస్తే శ్రీ హరిమోహన్ పాత్రో ని సంప్రదించగలరు. - లేఖ)

## సౌభ్రాతృత్వ పుట - పశ్చిమ బెంగాల్

### ఖరగపూరులో అమ్మవారి ఉత్సవాలు





పశ్చిమ బెంగాల్ ఖరగపూరులో పోటెక్కుతున్న గ్రామదేవత సోలాపూరి అమ్మవారి ఉత్సవాలు. ఏప్రిల్ నుండి మొదలయ్యే ఈ ఉత్సవాలు సెప్టెంబర్ వరకు ప్రతి సెట్లమెంటులో జరుగుతాయి. తొమ్మిది రోజులు ఘనంగా ఈ ఉత్సవాలు జరుగుతాయి. నిన్న సాయంత్రం ఓల్డ్ సెట్లమెంటులో అమ్మవారికి ఊరేగింపులతో తీసుకు వచ్చారు. రోడ్లంతా ఇసుక వేస్తే రాలనంత జనసందోహం. ఎక్కడ చూచినా పండగ వాతవరణం. మైకుల సందడి. రోడ్లంతా ముగ్గులు పూలతో ముస్తాబు చేయబడ్డాయి. పులి వేషాలు, మహిళా శక్తుల వేషాధారణలు, డప్పులు, ముత్రాటలతో దేవికి ఆహ్వానించారు. ఎక్కడ చూచినా తెలుగు దనం ఉట్టిపడుతుంది. తెలుగు మహిళలంతా
సాంప్రదాయ దుస్తులలో పూజలు చేస్తూ కనిపించారు.
తొమ్మిది రోజులూ దేవి రూపాలు మార్చుతుంటారు.
పూజా పెండాల్ల వద్ద జాతర వాతావరణం.



దృశ్య సేకరణ-
వాడాడ ఉమామహేశ్వర్ రావు ఖరగపూర్

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## రంగుల రాట్నం లో మెరిసిన బాసంగి

'రంగులరాట్నం' ఈ టీవీ సీరియల్ లో మేనేజర్ పాత్రలో శ్రీ బాసంగి సురేష్. కలం స్నేహితులు కళావేదిక సభ్యులు. వారికి అభినందనలు



## చిత్రకవితలు










ఈ నెల శ్రీ కృష్ణ-బలరాం లతో యశోద, అక్షరమే నా ఆస్తి, శ్రీ రామ ఆలింగనం హనుమంతుడి తో, చేతిలో సుత్తి సెనంతో బొమ్మలను చెక్కుతున్న కార్మికుడు... ఈ బొమ్మలతో శ్రీ గౌరీ శంకర్ కరకవలస నేతృత్వములో ప్రతి బుధవారం నిర్వహించబడిన చిత్ర కవితలు కార్యక్రమంలో ఉత్సహాము గా 60 వరకు శిష్టకరణ కవులు పాల్గొన్నారు.

## తెలుగు బాల సాహిత్యం - పరిణామ దశలు

నేటి సమాజంలో పిల్లలను పట్టించుకోకపోవడం మనకు కనిపించే రుగ్మతలలో ఒకటి. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను పట్టించు కోకపోవడం; దీనికి ఏ ఒక్కటి కారణం అని ఇతమిత్థంగా చెప్పలేం.కానీ కొన్ని ఆర్థిక సంబంధమైన కారణాలైతే మరికొన్ని సామాజిక పరిస్థితుల కారణంగా కనిపిస్తుంటాయి.

ఈ తరుణంలో మాతృభాషకు ముప్పు వచ్చే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయి. గతంలో ధనికులకే పరిమితమైన ఆంగ్ల విద్యా బోధన; నేడు సమాజంలోని అన్ని వర్గాల వారికి అందుబాటులోకి రానున్నది. పల్లెటూర్లలో చదువుకుంటున్న ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈనాటి వరకు తెలుగు మాధ్యమంలో విద్యాబోధన సాగింది. అందుచేత తెలుగు రాయను చదవను తెలిసే పిల్లలు ఈనాటి వరకు కనిపిస్తున్నారు. ఇక ఈ ఆశలు అడుగంటిపోయే సమయం ఆసన్నమైంది.

ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లిన పిల్లలు, నిన్నటి వరకు మాతృ భాషలో చదువు నేర్చుకునే పరిస్థితి ఉండేది. కాని ఇపుడు మాతృభాషలో చదువులు గానీ లేదా ఆంగ్ల భాషలో చదువులు గాని, ఏదో ఒక మాధ్యమం ద్వారా పిల్లలు చదువు నేర్చుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఈ సమయంలో అందరూ ఆంగ్ల భాష లో నేర్చుకునేందుకు మాత్రమే ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ పరిస్థితులలో ప్రాథమిక స్థాయి నుండి ఆంగ్ల భాషలో బోధన ప్రారంభమైతే క్రమేపీ మాతృభాష ఉనికిని కోల్పోవడం తప్పదు.

మనది ప్రజాస్వామిక దేశం కదా! ప్రజలు, ప్రజా సంఘాలు మాతృభాష పునరుద్ధరణ కోసం ఉద్య మించాలి.

పిల్లలకు మాతృభాష నేర్పే కేంద్రాలు ఏర్పాటు చేసి

వాటి ద్వారా కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వడం జరగాలి.పిల్లలలో మాతృభాష పట్ల అభిమానం కల్పించడం కోసం కొన్ని నిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ సుదీర్ఘంగా సాగాలి.

ప్రస్తుత సమాజంలో ప్రజా సంఘాలు, సాంస్కృతిక సంస్థలు ఈ బాధ్యతను స్వీకరించక తప్పదు.

ప్రస్తుతం మన మాతృ భాష అభివృద్ధి కోసం సంస్థలు చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు సరిపోవు, ఏ మూలకో అన్నట్లు కనిపిస్తుంది.

మాతృ భాషాభివృద్ధిలో బాల సాహిత్యమే ఈ ఉద్యమానికి మూలం కావచ్చును.

బాల సాహిత్యం అంటే కేవలం పిల్లల కోసం రాసే కథలే గాక విజ్ఞాన సాంకేతిక పరిజ్ఞాన విషయాలు కూడా నేడు ప్రాముఖ్యత సంతరించు కున్నాయి.

బాల సాహిత్యం అంటే "బాలలకు హితం కలిగించేదే బాల సాహిత్యం". హితం అంటే మంచి చేకూర్చేది అని అర్థం ఇది మనందరికి తెలిసిందే.

ఇది ఏనాటిది అనే చర్చ నేటికీ జరుగుతుంది.

తెలుగులో బాల సాహిత్యం ఏనాటిదో నని ఇదమిద్ధంగా చెప్పలేం. అలాగే దీనికి కర్తలెవరో చెప్పలేం. తొలి బాల సాహిత్యవేత్త తల్లి అని మాత్రం చెప్పడానికి అవకాశాలు ఎక్కువ.

మనదేశంలో అనేక భాషలు ఉన్నాయి. అన్ని భాషలకు మూలం సంస్కృతమే. సంస్కృత భాష కు ముందు బాలసాహిత్యం లేదా అంటే ఉంది అని సమాధానం వస్తుంది.

ఈ భూమి అంతా జలమయమై ఉండే యుగయుగాల క్రిందట శిలలతో, భూమి ఏర్పడిన తొలి రోజుల్లో ఈ భువిపై తొలి శిశువు జన్మించింది.

ఆ శిశువు అవతరించిన శుభ సమయంలో భూమాత పరవశించి పోయింది. ప్రకృతి మాత శిశువును స్వాగతిస్తూ తొలి గీతం పాడింది.

రోదిస్తున్న ఆ శిశువును చూసి జోల పాట పాడింది

వేనవేల గత వసంతాల కేళిలో

తొలి మానవ శిశువు భువిపై

జనించిన శుభ తరుణంలో

వీచె మలయ మారుతాలు

పుడమి తల్లి పరవశించే

ప్రకృతి మాత పాడేగీతం

స్వాగత సుస్వాగతం గీతం

నింగిలో తారకలే మాలికలై

తూర్పున అరుణ కిరణాలు

భావి జగతిన ప్రగతి వెలుగులు

లోక కళ్యాణమే మహాభాగ్యమై

జ్ఞానం విజ్ఞానం విరియాలి.

*- బెహరా ఉమామహేశ్వరరావు*

# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివాహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | శ్రావ్య |
| ఇంటిపేరు | మునాగవాలసా |
| తండ్రి పేరు | ఎం.తిరుమలరావు |
| గోత్రం | ఆత్రేయ |
| పుట్టిన తేది | 1-May-1995 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి VIPRO |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా మాస్టర్స్ డిగ్రీ; |

| | |
|---|---|
| పేరు | శ్రీదేవి |
| ఇంటిపేరు | బాలివాడ |
| తండ్రి పేరు | |
| గోత్రం | షాండిల్య |
| పుట్టిన తేది | 5-Nov-1980 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి NMNC |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | హైదరాబాది మాత్రమే, డిగ్రీ పైన ,, MNC లో |

| | |
|---|---|
| పేరు | శ్రీదివ్య |
| ఇంటిపేరు | జక్కువా |
| తండ్రి పేరు | స్వర్గీయ వి.చక్రధర్ రావు |
| గోత్రం | గోతమిషా |
| పుట్టిన తేది | 28-Apr-1991 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | పైన బి. |



| | |
|---|---|
| పేరు | దినేష్ కుమార్ |
| ఇంటిపేరు | వంతారాం |
| తండ్రి పేరు | వి.శంకరరావు |
| గోత్రం | భరద్వాజా |
| పుట్టిన తేది | 17-Apr-1990 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఆప్టం గ్లోబల్ సొల్యూషన్స్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | జాబ్, బిటెక్, & పైన, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | కార్తీక్ |
| ఇంటిపేరు | కొండుమహంతి |
| తండ్రి పేరు | కె.చిన్నారావు |
| గోత్రం | నాగేశ్వరా |
| పుట్టిన తేది | 7-Nov-1989 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి భారతీయ నేవీ (రక్షణ పారుడు |
| పనిచేసే స్థలం | విజాగ్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | BTECH & పైన, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | రామ పట్నాయక్ |
| ఇంటిపేరు | నాగమంత్రి |
| తండ్రి పేరు | వెంకట రమణ |
| గోత్రం | అంగీరాసా |
| పుట్టిన తేది | 1-Oct-1989 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపారం రియల్ ఎస్టేట్ |
| పనిచేసే స్థలం | విజాగ్ |
| విద్యార్హత | 10TH / SSC |
| ప్రాధాన్యత | స్నేహపూర్వక కుటుంబం, |

| | |
|---|---|
| పేరు | సంతోష్ కుమార్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బాలిష్ట |
| తండ్రి పేరు | స్వర్గీయ బి.రఘునాథ |
| గోత్రం | షాండిల్య మోహా మణి |
| పుట్టిన తేది | 29-Jul-1985 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి జెన్‌పాక్ట్ ఇండియా ప్రైవేట్ ప్రైవేట్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | పాన్-ఇండియా, ఏదైనా డిగ్రీ & అంతకంటే |

| | |
|---|---|
| పేరు | శ్రీనివాస్ రావు |
| ఇంటిపేరు | వప్పంగి |
| తండ్రి పేరు | వి.కూర్మారావు |
| గోత్రం | సిసికారవం |
| పుట్టిన తేది | 21-Apr-1991 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఇన్ఫోసిస్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, బాగా స్థిరపడ్డారు, |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ...*

# వ్యవస్థాపక సీమ

## సందేహాలా? మమ్మల్ని అడగండి!




విశాఖపట్నానికి చెందిన మన శిష్టకరణ వ్యాపారవేత్త శ్రీమతి లక్ష్మీ వెంకుమహంతి (డాటరాఫ్ శ్రీ కొట్టిశ మాధవరావు) గారు ఆల్ హేండ్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే చక్కని కంపెనీని విశాఖపట్నం కేంద్రంగా ప్రారంభించారు. చిన్నా పెద్దా వ్యాపారస్తులకు, సర్వీస్ సెంటర్స్ వారికీ డిజిటల్ మార్కెటింగు, వెబ్ సైట్ హోల్డింగు, లోగో డిజైనింగు లాంటి సేవలను ఈ కంపెనీ అందజేస్తుంది. మన వ్యాపారస్తులందరూ ప్రోత్సాహాన్ని అందించండి. అలాగే బంధుమిత్రులందరికీ తెలియజేయండి. మరిన్ని వివరాలకు లాండ్ లైన్ 0891-4816611 ను గానీ వాట్సాప్ నెం 8977919903 ను గానీ సంప్రదించండి.

## స్థిరాస్తి వ్యాపార సహకారం




శ్రీకాకుళం జిల్లా సంతవురిటి గ్రామానికి చెందిన, మన శిష్టకరణ కుల ప్రాతినిద్యాలలో ఒకరైన శ్రీ ఉరిటీ ప్రసాద్ స్థిరాస్తి వ్యాపారం అయిన రియల్ ఎస్టేట్ మధ్యవర్తిత్వ వ్యాపారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు లలో చేస్తున్నారు. కావున శిష్టకరణ కులబంధువులు మీకు కావలసిన / నచ్చిన చోట, మీ అవసరాలకు అనుగుణంగా, మీకు కావలసిన ఇల్లు / ఇంటి స్థలం / రియల్ ఎస్టేట్ భూమి / ప్రైవేటు భూములు/ ఇండిపెండెంట్ /గ్రూప్ హౌసెస్ /వ్యవసాయ భూములు /వ్యాపారం సంబంధ షాపులు గాని మీకు ఎక్కడ కావాలి అంటే అక్కడ కొనాలాన్నా, అమ్మాలన్నా వారి యొక్క ఫోన్ నెంబర్ 9494001194 (VSRN ప్రసాద్) సంప్రదించి మన కుల బంధువు వ్యాపారానికి సహకరించ వలసినిదిగా కోరుతున్నారు.

## అమెజాన్ కొనుగోలు కేంద్రం




దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు ఆ గ్రామాలు అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందితే అందరి కంటే ముందు ఉంటాయన్న మాట వాస్తవం. అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం లో గల మారుమూల గ్రామం పారశెల్లి గ్రామంలో అమెజాన్ కొనుగోలు సేవాకేంద్రం ఏర్పాటుచేసి ప్రజలందరికీ అతి సులభమైన పద్ధతిలో నేరుగా వారి ఇంటి వద్దకే వారు కొనే వస్తువులు చేరుకునే అవకాశాన్ని కల్పించారు పారశెల్లి వాస్తవ్యులు మన శిష్టకరణం వ్యాపారవేత్త శ్రీ డబ్బీరు క్రిష్ణారావు శిష్టకరణాలుకు ప్రత్యేక తగ్గింపు ధరలో ఉంటాయని శ్రీ డబ్బీరు కృష్ణారావు లేఖ ప్రతినిధికి తెలియజేశారు.

శ్రీ డబ్బీరు కృష్ణారావు గారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేద్దాం.

## కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ ప్రారంభం

మ న శిష్టకరణ యువ వ్యాపారవేత్త శ్రీ కంఠిమహంతి విద్యాధర్ గారు 18-5-2022 నాడు ఉదయం 9 గంటలకు విశాఖపట్నం, పీఎం పాలెం, 3వ బస్టాప్, రామాలయం దగ్గర సత్య సాయి కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా వారికి అభినందనలు. సర్వ శిష్టకరణ శ్రేయోభిలాషి శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు 22/5/2022 న వారిని కలిసి అభినందించడం జరిగింది.







వాణిజ్య ప్రకటన

## ఆరోగ్యమస్తు

# ఆహ్లాదకర డిటాక్స్ వాటర్ మరియు వేసవి నీయాలు

రిఫ్రెష్ డిటాక్స్ వాటర్ మరియు సమ్మర్ డ్రింక్స్



డిటాక్స్ వాటర్ టాక్సిన్స్ ను బయటకు పంపి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది
ఈ వేసవి కాలంలో కడుపు ఉబ్బరం.
ఇంట్లో డిటాక్స్ నీటిని ఎలా తయారు చేసుకోవాలి మరియు రోజంతా సులభంగా తయారు చేసుకోవచ్చు
ఒక గాజు సీసా లేదా జగ్ తీసుకుని సగం దోసకాయ ముక్కలు, 1 నిమ్మకాయ ముక్క, 12-15 పుదీనా ఆకులు జోడించండి మరియు 3 లీటర్ల నీరు వేసి, ఆపై మీరు గాజు సీసాలో పోసిన పదార్థాలన్నింటినీ షేక్ చేసి, కనీసం 2 గంటలు వదిలివేయండి, అప్పుడు మీరు రోజంతా త్రాగవచ్చు.
మీ వేడి వేసవిని చల్లబరచండి ఈ రెండు ఆరోగ్యకరమైన పానీయాలను ఇంట్లోనే ప్రయత్నించండి

1-బెల్లం షర్బత్



తయారీ: మిక్సర్ జార్ తీసుకుని తురిమిన బెల్లం 1 కప్పు, 1 అంగుళం అల్లం ముక్క, చిటికెడు నల్ల ఉప్పు, కొన్ని పుదీనా ఆకులు, 2 గ్లాసుల చల్లార్చిన నీరు మరియు సగం నిమ్మరసం జోడించండి.
దశ 2: దీన్ని బాగా బ్లెండ్ చేయండి
దశ 3: ఐస్ క్యూబ్‌లతో సర్వ్ చేయడానికి సిద్ధంగా ఉంది
ప్రయోజనాలు: ఇది శరీర వేడిని నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

2-పుచ్చకాయ రసం



తయారీ: జ్యూసర్ జార్ తీసుకుని పుచ్చకాయ ముక్కలు, అర అంగుళం అల్లం ముక్క, పంచదార 1 టేబుల్ స్పూన్, చిటికెడు బ్లాక్ సాల్ట్ మరియు కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి కలపాలి.
దశ 2: చక్కగా కలపండి
స్టెప్ 3: ఐస్ క్యూబ్స్ ఉన్న గ్లాసులో పోయండి
స్టెప్ 4: పైన పుచ్చకాయ ముక్క మరియు పుదీనా ఆకుతో అలంకరించండి మరియు మీ పుచ్చకాయ రసం ఒక సిప్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంది

- బి. రశ్మీ రాణి పట్నాయక్
హైదరాబాద్

# గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన సంఖ్యలు

1. రక్తపోటు: 120/80
2. పల్స్: 70 - 100
3. ఉష్ణోగ్రత: 36.8 - 37
4. శ్వాసక్రియ: 12-16
5. హిమోగ్లోబిన్: పురుషులు (13.50-18)
మహిళలు ( 11.50 - 16 )
6. కొలెస్ట్రాల్: 130 - 200
7. పొటాషియం: 3.50 - 5
8. సోడియం: 135 - 145
9. ట్రైగ్లిజరైడ్స్: 220
10. శరీరంలో రక్తం మొత్తం:
Pcv 30-40%
11. మధుమేహం: పిల్లలకు (70-130)
పెద్దలు: 70 - 115
12. ఐరన్: 8-15 మి.గ్రా
13. తెల్ల రక్త కణాలు: 4000 - 11000
14. ప్లేట్‌లెట్స్: 150, 000 - 400, 000
15. ఎర్ర రక్త కణాలు: 4.50 - 6 మిలియన్లు..
16. కాల్షియం: 8.6 - 10.3 mg/dL
17. విటమిన్ D3: 20 - 50 ng/ml (మిల్లీలీటర్‌కు నానోగ్రాములు)
18. విటమిన్ B12: 200 - 900 pg/ml

# 'డబల్యూ హెచ్ ఓ' సిఫార్సు చేసిన శారీరక వ్యాయామాలు

పిల్లలు మరియు యుక్తవయస్కులు రోజుకు కనీసం 60 నిమిషాల శారీరక శ్రమలో పాల్గొనాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సిఫార్సు చేస్తుంది, అయితే పెద్దలు వారమంతా కనీసం 150 నిమిషాలు చేయాలి. కానీ 80 శాతం మంది కౌమారదశలో ఉన్నవారు మరియు నలుగురిలో ఒకరు సిఫార్సు చేసిన స్థాయిలను అందుకోలేకపోతున్నారని పేర్కొంది.

రెగ్యులర్ శారీరక శ్రమ గుండె జబ్బులు, మధుమేహం మరియు అనేక క్యాన్సర్ల వంటి నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ఇది మన రోజువారీ జీవిత నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది.

# ప్రతిభాస్థలి

## అనిరుధ్ బలివాడ, అమెరికా చే గీయబడిన చిత్రాలు



అనిరుధ్ బలివాడ టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లోని లానియర్ మిడిల్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. అతను ఇంత చిన్న వయస్సులో తన కళాకృతులను వ్యక్తీకరించడానికి వివిధ మాధ్యమాలను ఉపయోగిస్తాడు. 'లేఖ' తన 6వ తరగతిలో ఉన్నప్పుడు చేసిన కొన్ని రచనలను పంచుకుంది.

అతను శ్రీ సురేష్ బలివాడ మరియు శ్రీమతి సుమతి దంపతుల చిన్న కుమారుడు. అతను స్వర్గీయ శ్రీ బలివాడ రామారావు మరియు శ్రీమతి బలివాడ జగన్ మోహినీ గార్ల మనవడు. పితృ పక్షాన జగన్ మోహిని బలివాడ. తల్లి వైపు ఉండగా, అతని తాతలు పక్కి కుటుంబానికి చెందినవారు, శ్రీ P.E.S. విద్యాసాగర్ గారు మరియు శ్రీమతి. రమ గారు.




సాంఘిక శాస్త్రం కి సంబంధించి న పాఠశాల ప్రాజెక్ట్ లో భాగంగా " టెక్సాస్-బేటల్ ఆఫ్ ది ఆలమో". సైన్యాధికారులు మరియు యుద్ధంలో ఖ్యాతి గాంచిన ప్రముఖులు.



మంగా చిత్రకళ, ఇది జపనీస్ చిత్రకళ. ఈ చిత్రం "డెమన్ స్లయిర్" ధారవాహికంలో పేరుపొందిన ఒక పాత్ర.











జంతువుల అధ్యయనానికి సంబంధించిన పాఠశాల ప్రాజెక్ట్ లో భాగంగా చిత్రించిన జంతువులు. రంగు పెన్సిల్, మార్కర్లు వాడటం జరిగింది.



సెల్ఫ్ స్టడీ ఆఫ్ ఆర్ట్ ఆ హాండ్ హోల్డింగ్ ఏ లీఫ్. గ్రాఫైట్ మరియు రంగుల పెన్సిల్ వాడటం జరిగింది.

# భువన కరణం

## నంది అవార్డు గ్రహీత శిష్టకరణ మహిళామణి

డబ్బింగ్ ఆర్టిస్ట్.మన శిష్టకరణాల మహిళ.నంది అవార్డు గ్రహీత శ్రీమతి డబ్బీరు జయలక్ష్మి విశాఖపట్నం వాస్తవ్యులు. డబ్బీరు జై లక్ష్మీ గారు దేవదాసు నాటకం లో పార్వతి పాత్ర తో పాటు పలు ప్రదర్శనల ద్వారా ఎంతో మందిని ఆకట్టుకున్నారు రాష్ట్రప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తూ అందించే నంది అవార్డు గ్రహీత జయలక్ష్మి గారు ఇప్పటివరకు రెండు వందలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు పలు దర్శకుల వద్ద అనేక ప్రదర్శనల్లో పాల్గొని బహుమతులు పొంది పలువురితో సన్మా నింప బడ్డారు.... ఉషోదయ కళానికేతన్ వారు చెరుకూరి సాంబశివరావు గారు రచించి దర్శకత్వం వహించిన ఎవరు వస్తారని ఆ నాటిక అరపై ప్రదర్శనలు పూర్తి చేసి 31 సార్లు ఉత్తమ నటిగా బహుమతులు పొందారు ఇదే సంస్థ ఆధ్వర్యంలో వందనం నాటికలో మరొక మంచి పాత్ర ద్వారా పలుసార్లు ఉత్తమ నటిగా ప్రశంసలు పొందారు ఇదే సంస్థ వారు నిర్వహించిన నాటిక ద్వారా 2000 సంవత్సరంలో నంద్యాలలో జరిగిన నాటకోత్సవాలు పోటీలలో రావులమ్మ అనే పాత్రకు ఉత్తమ నటిగా నంది అవార్డు పొందారు ఉషోదయ కళానికేతన్ సంస్థ లో చాలాకాలం నటించారు వీటితోపాటు మానవత్వానికి మరో కోణం నిర్మానుష్యం, ప్రేమ తురాణం, దుర్గ దృశ్యం 60 దాకా. ఎందుకు చితి మొదలైన నాటికల్లో జయలక్ష్మి గారు పలు పాత్రలు పోషించారు.... ఇటువంటి కళాకారులు కనుమరుగవుతున్నా రెందుకు.... మరిన్ని పాత్రలు పోషించి సినీరంగంలో డబ్బింగ్ ఆర్టిస్ట్ గా పలువురు మన్ననలు అందుకోవాలని ఆశిస్తూ.

*- హరిబాబు బలివాడ.*

## కామ్రేడ్ నాగభూషణం పట్నాయక్ గుణుపూర్

కోర్టుల్లోపేదవాడికి న్యాయం దొరకదు, పేదవాడికి న్యాయం ప్రజా కోర్టులోనే దొరుకుతుంది అని న్యాయవాద వృత్తిని వదలి ప్రజా కార్యక్షేత్రంలో ప్రజాకోర్టులు నిర్వహించిన వాడు...

శ్రీకాకుళం, పార్వతీపురం, ఒరిస్సా ప్రాంతాలను కార్యక్షేత్రంగా రైతుకూలీ ఉద్యమాలు నిర్మించిన వాడు...

గరుడ భద్ర భూస్వామిని గడ గడ లాడించిన వాడు...

నక్కపల్లి కుట్ర కేసులో ఉరి శిక్ష పడిన వాడు...

ఉరిశిక్ష కు వ్యతిరేకంగా తానే ఉద్యమమై నిలిచిన వాడు...

విప్లవ ఆవశ్యకతను గురుంచి, పాలకుల దుర్నీతి గురుంచి కోర్టు స్టేట్మెంట్ ఇచ్చిన వాడు...

విశాఖ జైలు గోడలు దాటిన వాడు, త్యాగానికి నిర్వచనం ఇచ్చిన వాడు...

జీవిత కాలం విప్లవాన్ని ప్రేమించి, మృత్యువును, రాజ్యాన్ని ఎదిరించిన ధీరోద్ధాతుడు...



*పీడిత ప్రజల ప్రియ మిత్రుడీయన... ఆయనే గుణుపూర్ పట్టణానికి చెందిన కామ్రేడ్ నాగ భూషణం పట్నాయక్!*

## వంశధార ప్రాజెక్టు పితామహుడు సిక్కోలు కాటన్ పట్నాయక్ (11 మే వర్ధంతి సందర్భముగా)

సాంకేతిక నిపుణులు. ఆయన శ్రీకాకుళం జిల్లాను సస్యశ్యామలం చేస్తూ 2.50లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు తాగునీటిని అందిస్తున్న వంశధార ప్రాజెక్టు పితామహుడు.

ఆయన నరసన్నపేట మండలం చిక్కాలవలస గ్రామానికి చెందినవారు. 1954లో హిరమండలం మండలం లోని గొట్ట గ్రామం దగ్గర రిజర్వాయర్ నిర్మాణం చేపట్టినట్లయితే 32వేల ఎకరాల వ్యవసాయ భూమి, 30గ్రామాలు పూర్తిగా, 32 గ్రామాలు పాక్షికంగా ముంపుకు గురయ్యే విధంగా అప్పటి ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. అయితే తుంగతంపర శాస్త్రి తన 400 ఎకరాల భూమి మునిగిపోతుందనే తలంపుతో రాష్ట్రపతి వి.వి.గిరి అండదండల తో రిజర్వాయర్ నిర్మాణానికి అడ్డంకులు వేశారు. ఈ నేపథ్యంలో 1964-65లో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తున్న పట్నాయక్ ను బదిలీపై తెచ్చి వంశధార ప్రాజెక్టుకు నమూనాలు తయారుచేయాలని ప్రభుత్వం సూచించింది. గొట్టపై రిజర్వాయర్ నిర్మాణానికి రాజకీయంగానూ, సాంకేతికంగానూ అడ్డంకులు ఉండేవి. వీటిని అధిగమించే విధంగా సరికొత్తగా, ప్రస్తుత వంశధార రిజర్వాయర్ నమూనాను ఆయన ప్రతిపాదించారు. తొలి ప్రతిపాదనలతో అయితే కేవలం 16టీఎంసీల నీటి నిల్వతో పాటు 32వేల ఎకరాల భూమి ముంపుకు గురయ్యే అవకాశముండేది. పట్నాయక్ మాత్రం 18టీఎంసీల నీటిని నిల్వ చేయడమే కాకుండా కేవలం 10వేల ఎకరాలు మాత్రమే ముంపుకు గురయ్యే విధంగా ప్రణాళిక రూపొందించారు.




దేశంలో ఎక్కడా లేని విధంగా నది పక్కన రిజర్వాయర్ నిర్మాణానికి నాంది పలికారు.

1977లో గొట్టాబ్యారేజీ నిర్మాణం జరుగుతున్న సమయంలో ఆయనే దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. 1980లో వచ్చిన భారీ వరదలకు ఆయన వరద పరిస్థితి సమగ్రంగా పరిశీలించేందుకు గొట్టాబ్యారేజీ వద్దకు వచ్చారు. అక్కడ నుంచి తిరిగి వెళ్లేందుకు దారిలేక పక్కనే ఉన్న కొండలపై నుంచి కాలినడక రెండు రోజులు ప్రయాణం చేసి నరసన్నపేట చేరుకున్నారు. అప్పట్లో ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ సంఘటన ఆయన కార్యదీక్షకు అద్దం పడుతుంది.

1968 లో వంశధార మొదటి దశ ప్రాజెక్ట్ కు డిజైన్ చేసి 1970 లో పూర్తిచేయడంతో ఆయన ఖ్యాతి నలుదిశలా వ్యాప్తి చెందినది. వంశధార రెండోదశ ప్రాజెక్టు నిర్మాణానికి నేరడి వద్ద బ్యారేజి నిర్మాణానికి ఈయనే డిజైన్ చేసారు. ఒడిషా ప్రభుత్వం అడుగడుగునా అభ్యంతరం చెబుతుండడం తో నేరడికి సమీపంలో సైడ్ వ్యూయర్ కట్టి ప్రాజెక్టు పూర్తిచేయవచ్చునని మరో డిజైన్ రూపొందించడంతో వైయస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టినది. దీనిపై కూడా ఒడిషా ప్రభుత్వము సుప్రీం కోర్ట్ ను ఆశ్రయించడంతో పనులు ప్రారంభం కాలేదు. వంశధార మూడో దశ నిర్మాణము రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజినీర్లు ససేమిరా అనడంతో మరోసారి పట్నాయక్ నే ఆశ్రయించారు.

ఆయన నీటిపారుదల విభాగంలో అనేక ప్రాజెక్టుల ను సమగ్రంగా పరిశీలించి, వాటి లోపాలను సరిదిద్దేందుకు అనేక సాంకేతిక అంశాలపై పుస్తకాలు రచించారు. ఆయన కుమారుడు కూడా ఒడిశా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు.

శ్రీకాకుళం నగరంలోని న్యూకాలనీలోగల ఆయన నివాసంలో మే 11 2017న తుదిశ్వాస విడిచారు.

*సేకరణ*
*పి.ఎస్.ఆర్.యెన్.మూర్తి*

## భువన కరణం

# సాహితీమూర్తులతో నా అనుభవాలు - మూడవ భాగం

ఈ శీర్షికలో యుగకవి గుంటూరు శేషేంద్రశర్మ గారితో నా అనుభవాలు మీతో పంచుకుంటాను

అతని వాక్కు ఒక పిల్లనగ్రోవి, అతని కవిత్వమొక తీయని పాట, అతని భావావేశం మానవకళ్యాణ హోమం.

"నేనొక పిడికెడు మట్టి కావచ్చు, కలమెత్తితే ఈ దేశపు జండాకున్నంత పొగరుంది, ఈదేశానికి కర్షకుడే కథానాయకుడు" అంటూ తన కవిత్వంతో మానవ జీవిత పొలాల్నే దున్నేడు. కవిసేన మానిఫెస్టో వ్రాసి కవిత్వానికొక దిశా నిర్దేశం చేసిన మహాకవి శేషేంద్ర

అటువంటి మహాకవి విశాఖపట్నంలో మా సంస్థ సహృదయసాహితి వారి మహాకవి గురజాడ అవార్డ్ స్వీకరించడానికి 1996 లో విశాఖ వచ్చారు. వారు సతీమణి శ్రీమతి ఇందిర గారితో విచ్చేశారు, తాజ్ హోటల్ లో బసచేశారు. ఎప్పటిలాగే గురజాడ జయంతి 21 సెప్టెంబర్ నాడు అవార్డ్ సభ ఏర్పాటు చేశాము. వారు ఆనాటి సభలో ప్రసంగించిన ఆ ప్రసంగం ఒక ఆణిముత్యం.విప్లవ, అభ్యుదయ, కాల్పనిక కవితారీతులతోపాటు కవిసేన మానిఫెస్టో రచించి ఆధునిక కవులకు దిశా నిర్దేశం చేశారు.తన ప్రసంగంలో శేషేంద్ర తనకు ఇష్టమైన కావ్యం భవభూతి ఉత్తర రామ చరితం.ఆనాటి ప్రసంగంలో రామాయణంలోని మూల సూత్రాలు, ఉత్తరరామ చరితం గురించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు శేషేంద్ర.

ఆ అవార్డ్ సభకు విశాఖ పోర్ట్ ఛైర్మన్ గోపాల్ గారు, శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యులు, శ్రీమాన్ చిత్రకవి ఆత్రేయ, జిల్లా జడ్జ్ లక్ష్మణ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

యుగకవి శేషేంద్ర శర్మ గారితో చాలా సేపు ఏకాంతంగా ముచ్చటించే అవకాశం నాకు లభించింది. వారితో ముచ్చట్లో ఎన్నో సాహిత్య విశేషాలు, కవితా రీతులను గురించి చర్చించాము.ఆ తర్వాత జరిగిన పతికావిలేఖరుల సమావేశంలో పత్రికా విలేఖరులతో పాటు విశాఖ సాహితీవేత్తలు కవిశేఖర కొండేపూడి సుబ్బారావు, కొత్తూర్తి భాస్కర రావు, అవధానసరస్వతి పేరాల భారత శర్మ మొదలగు వారు పాల్గొన్నారు.ఆ మహాకవి ఆ తర్వాతకూడా నాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేవారు. వారు రాసిన అమూల్య పుస్తకాలు ఆధునిక మహాభారతం, జనవంశం, కవిసేన మేనిఫెస్టో మొదలైనవి ఆటోగ్రాఫ్ తో సహా బహుకరించారు. వారు మాలతి చందూర్ గారికి మహాకవి గురజాడ అవార్డ్ ఇచ్చినపుడు, 2000 సంవత్సరంలో సహస్రాబ్ది శుభాకాంక్షలు కూడా పంపించారు, అటువంటి మహానుభావుడు, మహాకవి గారితో సన్నిహితంగా మెలగడం వారి స్నేహ సౌలభ్యం నా పూర్వజన్మ సుకృతం.

*శేఖరమంత్రి ప్రభాకర్,*

*అధ్యక్షులు, సహృదయ సాహితి, విశాఖపట్నం*








## మన సాంప్రదాయ సంపద

# మన ప్రాచీన జీవన ప్రవచనాలు

1. అజీర్ణె భోజనం విషం.
ఇంతకు ముందు తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోతే, మళ్లీ ఆహారం తీసుకోవడం విషం తో సమానం. ఆకలి అనేది మునుపటి ఆహారం జీర్ణం అయ్యిందనడానికి ఒక సంకేతం.
2. అర్ధరోగహరి నిద్ర
సరైన నిద్ర సగం వ్యాధులను నయం చేస్తుంది.
3. ముధ్గధాళి గధవ్యాళి
అన్ని పప్పుధాన్యాలలో, పచ్చిమిరపప్పు ఉత్తమమైనవి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇతర పప్పుధాన్యాలు అన్నీ కూడా ఎదో ఒక ఇతర దుష్ప్రభావాలను కలిగి ఉంటాయి.
4. బగ్నాస్తి సంధానకరొ రసోనహ
వెల్లుల్లి విరిగిన ఎముకలను కూడా కలుపుతుంది.
5. అతి సర్వత్ర వర్జయేత్
మంచి రుచి ఉన్నంత మాత్రాన అధికంగా తినే ఏదైనా ఆరోగ్యానికి మంచిది కాదు. మితంగా ఉండండి.
6. నాస్తిమూలమ్ అనౌషధమ్
శరీరానికి ఎలాంటి ఔషధ ప్రయోజనాలు లేని కూరగాయ లేదు.
7. న వైద్యాయహ ప్రభురాయుషహ
ఏ డాక్టరూ మన దీర్ఘాయుష్షుకు ప్రభువు కాదు. వైద్యులకు పరిమితులుంటాయి.
8. చింతహ వ్యాధి ప్రకాశయ
ఆందోళన అనారోగ్యాన్ని తీవ్రతరం చేస్తుంది.
9. వ్యాయామశ్చ శనైహి శనైహి
ఏ వ్యాయామం అయినా నెమ్మదిగా చేయండి. వేగవంతమైన వ్యాయామం మంచిది కాదు.
10. అజవత్ చర్వణం కుర్యాత్
మీ ఆహారాన్ని మేకలా నమలండి.. హడావిడిగా ఆహారాన్ని ఎన్నడూ మింగవద్దు. లాలాజలం జీర్ణక్రియలో మొదట సహాయపడుతుంది.
11. స్నానం నామా మనఃప్రసాద న కరం
స్నానం వ్యాకులతను తొలగిస్తుంది. చెడు కలలను తరిమికొడుతుంది.
12. న స్నానం ఆచరిత్ భుక్త్వా
ఆహారం తీసుకున్న వెంటనే స్నానం చేయవద్దు జీర్ణక్రియ మీద ప్రభావం చూపుతుంది.
13. నాస్తి మేఘూసమమ్ తోయం
శుద్ధతలో వర్షపునీటితో ఏ నీరు సరిపోలదు.
14. అజీర్ణే భేషజం వారి
మంచి నీళ్ళని తీసుకోవడం ద్వారా అజీర్ణాన్ని పరిష్కరించవచ్చు.
15. సర్వత్ర నూతనం శాశ్తం సేవకాణి పురాతనం
ఎల్లప్పుడూ తాజా గా ఉండేవాటిని ఎన్నుకోండి. పాత బియ్యం మరియు పాత సేవకులను మార్చండి. (ఇక్కడ సేవకునికి సంబంధించి అర్థం ఏమిటంటే, విధులను మార్చమని పనిలోంచి తీసేయమని కాదు.)
16. నిత్యం సర్వా రసాభ్యాశః
ఉప్పు, తీపి, చేదు, పులుపు, ఒగరు మరియు కారం అన్ని రుచులు ఉన్న సంపూర్ణ ఆహారాన్ని తీసుకోండి.
17. జాతరం పూరాయి ధర్ధం అన్నహి
మీ కడుపులో సగభాగాన్ని ఘనపదార్థాలతో నింపండి, పావు వంతు నీటిని నింపండి మరియు విశ్రాంతి తీసుకోండి.
18. భుక్త్వోప విశతస్తంద్రా
మీ కడుపులో సగభాగాన్ని ఘనపదార్థాలతో నింపండి, పావు వంతు నీటిని నింపండి మరియు విశ్రాంతి తీసుకోండి.
19. క్షుత్ సాధుతామ్ జనయతి
ఆకలి ఆహారం యొక్క రుచిని పెంచుతుంది. మరో మాటలో చెప్పాలంటే, ఆకలిగా ఉన్నప్పుడు మాత్రమే తినండి.
20. చింతా జరానామ్ మనుష్యానామ్
ఆందోళన వృద్ధాప్యాన్ని త్వరపరచుతుంది.
21. సతం విహాయ భోక్తవ్యం
ఆహారం తీసుకొనే సమయం వచ్చినప్పుడు, 100 పనులను కూడా పక్కన పెట్టండి.
22. సర్వా ధర్మేషు మధ్యమం
ఎల్లప్పుడూ మధ్య మార్గాన్ని ఎంచుకోండి. దేనిలోనైనా విపరీతమైన వాటికి వెళ్లడం మానుకోండి.

# ఆత్మబోధ

మనస్సును నిశ్శబ్ధంగా ఉంచడం సమభావనకు దారి తీస్తుంది. సద్గురువు అనుగ్రహం మరింత లోతైన నిశ్శబ్దానికి దారి తీస్తుంది. లోతుగా నిశ్శబ్దమైన మనస్సు సాధకుడిని అచంచలమైన మరియు అలలు లేని ఆత్మను గమనించగలిగేలా సిద్ధము చేస్తుంది. అప్పుడు అతనికి ఆత్మ స్వరూపం తెలుస్తుంది. ఆత్మ యొక్క స్వరూపాన్ని తెలుసుకున్నప్పుడు, అతను విశ్వంలో ఏదైనా తెలుసుకుంటాడు. సర్వజ్ఞతను చూస్తాడు. ఈ విధముగా వేదాలు చెబుతున్నాయి. చాలా తక్కువ మంది వ్యక్తులు ఆత్మసాక్షాత్కార స్థితికి చేరుకుంటారు. అయితే అదృష్టమైన సాధకుడు తనలో చోటుచేసుకొని ఉన్న దైవత్వం యొక్క సంగ్రహావలోకనం పొందుతాడు. అతను విశ్వం మరియు ఆత్మ గురించి విశిష్టమయిన సంచలనాలను మరియు అంతర్దృష్టులను పొందుతాడు. అప్పుడే అతనికి లేదా ఆమెకు ఆత్మసాక్షాత్కారం మొదలైంది అని తెలుస్తుంది. ఆత్మ-సాక్షాత్కారం కావడానికి కొన్ని జీవితకాలాలు కూడా పట్టవచ్చు. గురువులు వారి జీవితంలో కనిపించడం ప్రారంభిస్తారు. ఇది వారి ఆత్మసాక్షాత్కార ప్రక్రియ ప్రారంభమైందని వారికి చూపుతుంది. వారికి గ్రంధాలను చదవడం పతంజలి యోగ సూత్రాలలో సూచించబడిన నియమాలలో ఒకటి. దీనినే స్వాధ్యయన అని పిలుస్తారు. ఆత్మబోధతో స్వాధ్యాయానికి మంచి ప్రారంభం కలుగుతుంది కలుగుతుంది.


*Giridhar is a spiritual seeker graced by realized Gurus Shri Badarinayanji and Leslie Temple Thurston.*

ఆత్మబోధ అనేది ఆదిశంకరాచార్యులు రచించిన గ్రంథం. ఆత్మబోధ ఆత్మ స్వభావాన్ని రూపక అలంకారాలతో కూడిన భాష ద్వారా వివరిస్తుంది. ఆత్మబోధ అనేది ఆధ్యాత్మిక పాఠశాలలో ఆత్మ జ్ఞానాన్ని పొందేందుకు బాగా సూచించబడిన గ్రంథాలలో ఒకటి. ప్రకర్ణ గ్రంధమైన ఆత్మబోధ అద్వైత వేదాంత సారాంశంని పొందుపరచి ఉంచింది. ఒక జ్ఞాన యోగి ఆత్మ జ్ఞానాన్ని పొందడానికి ఇటువంటి అనేక గ్రంథాలు ప్రచురించబడి ఉన్నాయి. ఆత్మజ్ఞానం అనేది జ్ఞానోదయానికి అవసరమైన ప్రత్యక్ష జ్ఞానం అని శంకరులు చెప్పారు. అది వంట చేయదానికి నిప్పు ఏ విధముగా అవసరమో ఆత్మజ్ఞానము మోక్షము పొందడానికి అటువంటిది. ఆత్మ స్వభావాన్ని గురించి తెలియని శరీరం యొక్క 5 తొడుగులచే ఆత్మ కప్పబడి ఉంటుంది. మేఘాలు సూర్యుడిని ఎలా కప్పేస్తాయో అజ్ఞానం ఆత్మను అలా కప్పివేస్తుంది. బ్రహ్మం ఆవిష్కృతం అయ్యేంత వరకు ప్రపంచం వాస్తవంగా కనిపిస్తుంది. ఎరుక అనేది కుండ లోని ఖాళీ లాంటిదని శంకరులు చెప్పారు. కుండ పగిలినప్పుడు మీరు ఇకపై కుండలోని ఖాళీ మరియు అంతటా వ్యాపించే స్థలం మధ్య వ్యత్యాసాన్ని చెప్పలేరు. అదే విధంగా ఒక వ్యక్తిలో చైతన్యం అంతటా వ్యాపించి ఉన్న ఆత్మతో సమానం, దీనిని సాధారణంగా పరమ-ఆత్మ అని కూడా పిలుస్తారు. ఆత్మ గుణరహితమని ఆత్మ బోధ చెబుతుంది. ఆత్మ నిరాకారమైనప్పటికీ అన్ని రూపాలకు కారణం అదే. ఆత్మ మూలముగానే, బుద్ధి మరియు సూక్ష్మ శరీరంతో తయారైన 10 ఇంద్రియాలు ప్రాపంచిక అనుభవంని సృష్టిస్తాయి. ఈ కథనం ప్రచురన చేయలేనివి, ఆత్మ బోధలో ఆత్మ గురించి చాలా వివరించబడినవి.

సాధకులు ఆత్మబోధను అధ్యయనము చేయాలని ప్రోత్సహిస్తున్నాము. ఈ వచనాన్ని చదవడం తప్పనిసరిగా ఆత్మ-సాక్షాత్కారానికి దారితీయనప్పటికీ, ఇదిఆత్మ గురించి ఒక అవగాహన ఇస్తుంది మరియు ఆత్మ సాక్షాత్కారానికి సిద్ధము చేస్తుంది. మేధోపరమైన అవగాహన ప్రత్యక్ష అనుభవానికి సమానం కాదు. దాదాపు ప్రజలు అందరు నిజమైన ఆత్మానుభవం లేకుండా మరణిస్తారు. కొద్దిమంది మాస్టర్లు మాత్రమే ఆత్మ-సాక్షాత్కారం పొందారు. అయితే ఆత్మ-సాక్షాత్కారం యొక్క ఆవశ్యకతను గ్రహించడం మొదటి అడుగు. ముముక్షువుగా మారడమే సాధకుడి ఏకైక లక్ష్యం. సాధకులు ఈ లింక్‌లోని ఉపన్యాసంతో ప్రారంభించి యూట్యూబ్‌లో స్వామి తదా-ఆత్మ-ఆనంద ఆంగ్లంలో చేసిన వీడియో ఉపన్యాసాల సిరీస్ ద్వారా ఆత్మబోధ గురించి తెలుసుకోవచ్చు. https://www.youtube.com/watch?v=QlKPA35xGJ8&t=586s యూట్యూబ్‌లో స్వామి పరిపూర్ణానంద చేసిన వీడియో సెషన్‌ల ద్వారా కింది లింక్‌లో తెలుగులో కూడా ఆత్మబోధ గురించి తెలుసుకోవచ్చు. https://www.youtube.com/watch?v=RPJMvOly0Pk&t=1739s

# ఐక్యవేదిక విశేషాలు

## రెండేళ్లు నిండుతున్న ఐక్యవేదిక

ఇటీవలి మహమ్మారి సమయంలో జరిగిన ఒక మంచి విషయం శిష్టకరణం ఐక్యవేదిక పుట్టుక అని మేము నమ్ముతున్నాము.

2020 జూన్ నెలలో, మహమ్మారి తీవ్ర దశలో, దేశవ్యాప్త లాక్డౌన్ మధ్య, అరడజను మంది శిష్టకరణాలు కలిసి వారాంతపు ఆన్లైన్ సమావేశాలను ప్రారంభించి, 2 తెలుగు రాష్ట్రాలలో, కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిష్టకరణాలను ఒక తాటి మీదకు తీసుకువచ్చారు.

రెండు సంవత్సరాల తరువాత, ఒక ప్రజారంజక లేఖ, అసంఖ్యాకమైన ఆన్లైన్ సమావేశాలు, ఆన్లైన్ పండుగ ఈవెంట్లు, మన వెబ్ సైట్, మన పేస్ బుక్ పేజీ - ఇవన్నీ సాంకేతిక పరిజ్ఞానాన్నిపూర్తిగా ఉపయోగించే మన సమూహానికి సాక్ష్యంగా నిలిచాయి. ప్రస్తుతం వివిధ భౌతిక ఈవెంట్లలో మన సమాజాన్ని కలుపుతూ సాగే మా తాజా ప్రవేశం మా పుస్తకంలో కొత్త ఆకులను తిప్పుతోంది.

మరిన్ని శిఖరాలని అధిరోహించడానికి మేము అచంచలమైన ఉత్సాహంతో ముందుకు సాగుతాము.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**


చంద్రబాబు జేవీ
80748 00939

**ప్రచురణ కర్త**


నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**ఉప ప్రచురణ కర్త**


వందన ఆదివిష్ణు
80560 18566

**సహ సంపాదకులు**


చంద్రమౌళి డబ్బీరు
70139 42649


అవిలాల శ్రీధర్
70757 35811


రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**


సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**CORRESPONDENTS**


నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625


నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448


అనంత ప్రసాద్ డొంకాడ
తెలంగాణ
99634 36716


నారాయణరావు మోటూరి
తెలంగాణ
93462 50304


సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468


సత్యారావు బలివాడ
కలం స్నేహితులు
99633 44957


గౌరీప్రసాద్ కరకవలస
కలం స్నేహితులు
98930 31580


బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101


మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580


శ్రీనివాస లంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400


ఆర్తి పట్నాయక్
ఛత్తీస్ గఢ్
83191 11213

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపాలం, భరత్ వికాస్, యజ్ఞ వివేక్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## లేఖ పిలుస్తోంది



మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.